# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి : 13 సంచిక : 1 డిసెంబరు 2023 వెల : రూ.5/-



# జర్నలిస్టు దామోదర్ ఆత్మహత్య



ఏలూరులో జరిగిన ఫెడరేషన్ జిల్లా మహాసభ దృశ్యం



ఏలూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రధమ మహాసభను ప్రారంభించి ప్రసంగిస్తున్న మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి ఆళ్ళ నాని




అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన తెలుగు గళ పురస్కార విజేతలకు సత్కారం



# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 13 డిసెంబరు 2023 సంచిక: 1**


## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు భారీ స్పందన ............. | 4 |
| మీడియా గుత్తాధిపత్యం ........... | 5 |
| తెలుగు గళ ప్రతిభకు పురస్కార పట్టం ................................ | 6 |
| ఇళ్లస్థలాల కేటాయింపు హర్షణీయం .......................... | 7 |
| చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి ............................ | 8 |
| ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలు ........................ | 9 |
| ఊపిరాడని ప్రజాస్వామ్యం .................................. | 10 |
| ఇళ్ళస్థలాల జీవోకు సవరణ చేయాలి ............................ | 12 |
| సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం ..................... | 13 |
| జర్నలిస్టు దామోదర్ ఆత్మహత్య ....... | 14 |
| జర్నలిస్టుల సేవలో ఎపిడబ్ల్యుజెఎఫ్ ....... | 17 |
| అంగన్వాడీల సమ్మెకు ఎపిడబ్ల్యుజెఎఫ్ మద్దతు ............ | 18 |



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య** **ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

జి.ఆంజనేయులు, ఎస్.వెంకట్రావు
వి.నవీన్‌రాజ్, ఎమ్. శ్రీనివాస్
బి.ఎన్.ప్రసాదరావు, వి.గోపి
వి.రామారావు, ఆర్.రామాంజనేయులు
బి. ఈశ్వరరావు, కె.వేణుగోపాలరావు
టి.మద్దులేటి, వి.భక్తవత్సలం
ఒ.శాంతి, ఎస్.మురళీశంకర్
కె.ఎస్.శంకరరావు, జి. శీనుబాబు
డి.మధుసూదనరావు

డిజైనర్:

**PUBLISHED, PRINTED AND EDITED BY G. Anjaneyulu on behalf of Andhra Pradesh Working Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P. Ph:040-27671067

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# సిక్కోలులో కూలిన మరో కలం

హైదరాబాద్‌లో ఈనాడు జర్నలిస్టు నర్సింగరావు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఉదంతం మరపునకు రాకముందే సిక్కోలులో మరో ప్రధాన మీడియా సంస్థకు చెందిన సాక్షి విలేకరి జి. దామోదర్ పురుగుల మందు తాగి తనువు చాలించారు. రెండు రోజుల పాటు ఆయన ఆనుపానులు కూడా తెలియకుండా పోయింది. భార్యను విధినిర్వహణకు తీసుకువెళ్లిన వాడు అటునుంచి అటే కనిపించని లోకాలకు వెళ్లిపోయాడు. పోలీసులకు ఆయన మృతదేహం వద్ద లభించిన లేఖలో వేధింపుల కారణంగా తనువు చాలించుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఎచ్చెర్ల శాసనసభ్యులు గొర్లె కిరణ్‌కుమార్, స్థానిక నాయకుడు గోపిల వేధింపుల కారణంగానే ఈ పనికి పాల్పడినట్టు ఆ లేఖలో రాశాడు. దీనిపై ఆరా తీసిన పోలీసులు మాత్రం భిన్నమైన కథనం చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించగా ఆయన చాలాకాలంగా తనను కలవలేదని, విలేకరి అయినప్పటికీ చాలా స్నేహభావంతో ఉండేవాడని తనపేరు ఎందుకు ప్రస్తావించాడో తెలియదని చెప్పారు. అంతేకాక దీనిపై సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలను వెలికితీయాలని కోరారు. దామోదర్ చావుకు కారణాలు ఏమైనప్పటికీ జర్నలిస్టులు, రాజకీయ నాయకుల మధ్య ఉండే సంబంధాలు ఒక పరిధి దాటితే ఇలాంటి పరిణామాలు సంభవిస్తాయని స్పష్టమైంది. వృత్తి ధర్మాన్ని మించి విలేకరులు ఇతర పనులు చేయాల్సిన పరిస్థితి దాపురించిన కారణంగానే ఇటువంటి స్థితి జర్నలిస్టులకు ఎదురవుతున్నదని అర్థమవుతోంది. సమాచార, సాంకేతిక విప్లవం తెచ్చిన మార్పులను కార్పొరేట్ వ్యవస్థ తమ గుప్పిట్లో బిగించి లాభార్జనకు, వ్యాపార ప్రయోజనాలకు వినియోగించడమే ఇందుకు కారణం. కార్పొరేట్ సంస్థలు రాజకీయాలను శాసించే స్థితి వల్ల ప్రజాప్రయోజనం వెనకబడిపోతోంది. లాభనష్టాల బేరీజులో మొత్తం సమాజం తన నడకను దారి మళ్ళించుకుంటోంది. ఫలితంగా సమాజంలో అంతరాలు పెచ్చుపెరుగుతున్నాయి. ఉద్యమాలు ఎగసిపడేందుకు వీలైన పరిస్థితులు తరుముకొస్తున్నాయి. మరోపక్క మీడియాలో ఎక్కువ శాతం కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోయింది. మరీముఖ్యంగా అంబానీ, ఆదానీలే గుప్పిట్లో పెట్టుకుని శాసిస్తున్నారు. పరిస్థితి మారాలి. సాధారణ జర్నలిస్టు తన వృత్తిని సాఫీగా కొనసాగించుకునే పరిస్థితులు రావాలి.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు భారీ స్పందన

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం 23 నవంబర్, 2023న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా డిసెంబరు 22 నాటికి 5,756 దరఖాస్తులు అందాయని, 6 జనవరి, 2024తో గడువు ముగుస్తున్నందున అర్హులైన జర్నలిస్టులందరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ. తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని తెలిపారు. జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి ఇప్పటివరకు 4,742 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం 26 జిల్లాల కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు.

ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 535 లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారి దరఖాస్తులను, నిర్దేశించిన వయస్సు, సరైన సమాచారం పొందుపరచని, మీడియాలో పనిచేసిన అనుభవ పత్రాలు పొందుపరచకపోవడం, సరైన అర్హతలు లేకపోవడం వంటి అంశాలకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న 935 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు మరో అవకాశం కల్పించామన్నారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందన్నారు. వివరాలు సరిచేసుకున్న అనంతరం సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికి 79 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ధృవీకరణ కోసం పెండింగ్ లో ఉన్నాయని, వాటి వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, సబ్ కలెక్టర్ లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి, డీఐపీఆర్వో, ముగ్గురు జర్నలిస్టులు సభ్యులుగా జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీని రాష్ట్రంలోని 26 జిల్లాలకు ఏర్పాటు చేశామని కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. సంబంధిత కమిటీలు ఆయా జిల్లాల్లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించాయని తెలిపారు. రెవెన్యూ శాఖ వెరిఫికేషన్ చేసిన అనంతరం పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలకు అర్హులైన జర్నలిస్టుల తుది జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ విలువ ప్రకారం 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాల్సి ఉంటుందని గుర్తుచేశారు.

అర్హులైన అక్రిడిటేడ్ జర్నలిస్టులందరూ 6 జనవరి, 2024 వరకు అంటే నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అందించే ఇళ్ల స్థలాలను ప్రతి ఒక్క జర్నలిస్టు పొందాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సూచించారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపునకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు జిల్లా కమిటీలను వెంటనే ఏర్పాటు చేశారు. ఒకదాని తరువాత మరోపని జరగడంతో రాష్ట్రంలోని జర్నలిస్టుల్లో సంక్రాంతి నాటికి జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వస్తాయనే నమ్మకం కలుగుతోంది. ఇదే వేగంతో మండలాల వారీగా ఎందరు దరఖాస్తు చేసుకున్నారు, వారికి ఎంతస్థలం అవసరం, ఎంత అందుబాటులో ఉంది తదితర అంశాలపై జిల్లా కమిటీలు దృష్టి సారించాల్సి ఉంది.



# మీడియాపై గుత్తాధిపత్యం

ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితులుగా పేరు పొందిన ఆదాని గ్రూప్ అధినేత గౌతమ్, రిలయన్స్ గ్రూప్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ ప్రసారమాధ్యమాలు, మీడియా రంగాలపై పట్టు బిగిస్తున్నారు. జాతీయ స్థాయి వార్తా సంస్థలను, వార్తా ఏజెన్సీలను, వినియోగ వినోద పరిశ్రమలను ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటూ గుత్తాధిపత్యం సాగిస్తున్నారు. తాజాగా ఎఐఎంఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ న్యూ సైజెన్సీలో మెజారిటీ వాటాలను కొనుగోలు చేసి ఆదాని గ్రూపు స్వాధీనం చేసుకున్నది. ఇదే విషయాన్ని ఆదాని ఎంటర్ప్రైజెస్ రెగ్యులేటరీ సంస్థలకు వెల్లడించింది. గత ఏడాది మార్చిలో బిజినెస్ ఫైనాన్షియల్ న్యూస్ అందించే ఇంటీరియర్స్ బిజినెస్ మీడియాను కొనుగోలు చేసి మీడియా రంగంలోకి ప్రవేశించిన ఆదాని ఇటీవల ఎన్డీటీవీని ఒత్తిడి చేసి స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఎన్డీటీవీలోని 65 శాతం మెజారిటీ వాటాను సొంతం చేసుకు చేసుకుంది. ఇప్పుడు ఆదానీ గ్రూపు సంస్థల్లో ఒకటైన ఎఎంజి మీడియా నెట్వర్క్ లిమిటెడ్ ద్వారా ఐఎఎన్ఎస్‌లో 56.5 శాతం వాటాను కొనుగోలు చేసింది. కాగా ఎంత మొత్తానికి ఈ వాటాలను స్వాధీనం చేసుకున్నారనేది వెల్లడించకపోవడం గమనార్హం. గడచిన ఆర్థిక సంవత్సరంలో 22-23లో ఐఎఎన్ఎస్ ఆదాయం 11.86 కోట్లుగా నమోదు అయింది. మరోవైపు డిస్నీ ఇండియాను స్వాధీనం చేసుకోవడానికి ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ వేగంగా అడుగులు చేస్తున్నది, రిలయన్స్‌కు చెందిన వయాకం 18 డిస్నీ హాట్ స్టార్ ఇండియా సంస్థల విలీనంపై వచ్చే ఏడాది జనవరి నాటికి ప్రకటన వెలువడే వీలుంది. ఒప్పందం ఖరారు అయితే డిస్నీలో రిలయన్స్ వాటా 51 శాతానికి చేరుకుంటుంది. ప్రస్తుతం డిస్నీకి చెందిన స్టార్ ఇండియాకు 77 న్యూస్ ఎంటర్టైన్మెంట్ ఛానళ్ళు ఉండగా వయాకాంకు 38 ఛానళ్ళు ఉన్నాయి. డిస్నీకి డిస్నీ హాట్ స్టార్ రిలయన్స్‌కు జియో సినిమా స్ట్రీమింగ్ వేదికలు ఉన్న విషయం తెలిసిందే. దేశంలోని దాదాపు మొత్తం మీడియా వీరి అధీనంలో ఉన్నట్టే.

## వీలైనంత తొందరగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియను వేగవంతంగా అమలు చేసి త్వరితగతిన అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని సీనియర్ జర్నలిస్ట్, మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకత్వం బుధవారం కన్నబాబుని కాకినాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై క్యాబినెట్ సానుకూలంగా నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ సాలువా కప్పి పూలమాలలు వేసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీ.నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన జర్నలిస్టులు అందరికీ వీలైనంత తొందరగా స్థలాలు ఇచ్చే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అక్రిడిటేషన్ ఉన్న వారికే కాకుండా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి జగన్ సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు. అందుకే ఇచ్చిన హామీ ప్రకారం రాబోయే ఎన్నికలలోపు ఇళ్ల స్థలాలను ఇచ్చే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయన్నారు. దీనిపై విధి విధానాలను కూడా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఫెడరేషన్ కాకినాడ రూరల్ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి శ్రీనివాస్, రెడ్డి నాయుడు బాబు, జిల్లా కమిటీ నాయకులు బిందాన సురేష్, ,జి. శోభన్ బాబు, వల్లూరి నానాజీ, చిరంజీవి,సుధీర్ తదితరులు ఉన్నారు.

# తెలుగు గళ ప్రతిభకు పురస్కార పట్టం


ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ.. ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలోతెలుగు గళ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం వేడుకగా జరిగింది. తెలుగు ప్రసార మాధ్యమాల్లో వ్యాఖ్యాతలుగా, ప్రయోక్తలుగా, న్యూస్ రీడర్లుగా పనిచేస్తూ తెలుగు భాషకు తమ గళం ద్వారా సేవచేస్తున్న 15 మందికి అవార్డులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎన్.డిల్లీరావు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్, ఏపీ మీడియా అకాడమీ అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ప్రవాసాంధ్ర తెలుగు సంఘం అధ్యక్షులు వెంకట్ ఎస్.మేడపాటి, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీవీఆర్ కృష్ణంరాజు తదితరులు అవార్డు గ్రహీతలను శాలువాలతో సత్కరించి పురస్కారాలు ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న వారికి అభినందనలు తెలియజేశారు.

తెలుగు గళ కళకు గుర్తింపునిచ్చేందుకే: అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు

పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు మాట్లాడుతూ తెలుగు భాషా వికాసానికి

## 15 మందికి పురస్కారాల ప్రదానం

కేవలం రచనల ప్రాతిపదికనే కాకుండా మౌఖిక భాషకు కూడా ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో మౌఖిక భాషలో ప్రతిభావంతులను సత్కరించేందుకు తెలుగు గళా ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్లు వివరించారు. ప్రపంచీకరణ



నేపథ్యంలో తెలుగు భాషా వికాసంలో, తెలుగు భాషా చైతన్యంలో మారుతున్న పరిస్థితుల్లో కలానికి ఎంత బలం ఉందో గళానికి అంతే ప్రాధాన్యం ఏర్పడిన నేపథ్యంలో ఈ వినూత్న ఆలోచన చేసినట్లు వివరించారు. గళాన్ని ఒక కళగా మార్చుకొని తెలుగు భాషకు సేవ చేస్తున్న ప్రతిభావంతులకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో సరికొత్త సంప్రదాయంతో అవార్డులు అందిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ తెలుగు భాషకు తమ గళంతో విశేష సేవలందిస్తున్న ప్రతిభావంతులను సత్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు ఓ వినూత్న పురస్కారాల కార్యక్రమానికి రూపకల్పన చేశారని.. ఆయన ఆలోచనకు అందరి ఆచరణ తోడై నేడు ఓ మంచి కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం ద్వారా భవిష్యత్తులోనూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలు జరగాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.

ఏపీ మీడియా అకాడమీ అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్య, ఆరోగ్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని... రంగం ఏదైనా అందులోని ప్రతిభావంతులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఇంగ్లిష్ మీడియం చదువులను అందిస్తున్నారని.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యా నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ట్యాబ్‌లు అందిస్తున్నారని తెలిపారు. పిల్లలు బాగా చదువుకొని ప్రతిభతో రాణించాలని సూచించారు. ఆచార్య నాగార్జున

విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్, ఆంధ్రప్రదేశ్ ప్రవాసాంధ్ర తెలుగు సంఘం అధ్యక్షులు వెంకట్ ఎస్.మేడపాటి తదితరులు అధికార భాషా సంఘం ఓ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించిందని, అవార్డుల విజేతలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు భాషా వికాసంతో పాటు కళా ఔన్నత్యాన్ని చాటిచెప్పే వివిధ కోర్సులను ఏఎన్‌యూ ద్వారా అందిస్తున్నట్లు ఆచార్య పి.రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో అంతర్జాతీయ కూచిపూడి నాట్య గురువు డా. శ్రుతకీర్తి శాక్తం-శైవం నృత్య ప్రదర్శనతో పాటు నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు, జిజ్ఞాస బృంద ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధికార భాషా సంఘం సభ్యులు జి.రామచంద్రారెడ్డి, డా. వెంకటయ్య తదితరులతో పాటు ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ తోలేటి శ్రీకాంత్, ఏపీ ప్రెస్ అకాడమీ కార్యదర్శి ఎం.బాలగంగాధర్ తిలక్, డా. శారద తదితరులు పాల్గొన్నారు

## తెలుగు 'గళ' ప్రతిభా పురస్కారాలు 2023

### పురస్కార గ్రహీతలు

శ్రీ రజనీకాంత్ వెల్లలచెరువు, మేనేజింగ్ ఎడిటర్, టివి9 తెలుగు
స్వప్న సుందరి (స్వప్న), సీనియర్ జర్నలిస్ట్, సాక్షి టివి
డా. అనిత గడ్డిపాటి, విభాగాధిపతి, జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
శ్రీ చుండూరు శాయి వెంకట సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్
శ్రీమతి దీప్తి వాజపేయి, సీనియర్ జర్నలిస్ట్, టివి9
శ్రీమతి దేవి, సీనియర్ జర్నలిస్ట్, ఎన్ టివి
శ్రీ భోగీంద్రనాథ్ పారుపల్లి, సీనియర్ జర్నలిస్ట్, ఎన్ టివి
శ్రీమతి సౌజన్య నాగర్, సీనియర్ జర్నలిస్ట్, వి6
శ్రీమతి స్వర్ణ రోజ, సీనియర్ జర్నలిస్ట్
శ్రీ రుషి మర్ల, కన్సల్టింగ్ ఎడిటర్ , హెచ్ యమ్ టివి
శ్రీ టి. సతీష్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్, 10టివి
శ్రీ ఎస్. హరికృష్ణ, సీనియర్ జర్నలిస్ట్, సాక్షి టివి
డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మ, వ్యాఖ్యాత తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి
డాక్టర్ చుండూరు మాణిక్య రావు, ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్, ఆకాశవాణి, విజయవాడ
తంగిరాల శ్రీ అన్నపూర్ణ, వ్యాఖ్యాత, దూరదర్శన్, విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ కార్యదర్శి మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ తెలుగు భాష విశిష్ట సేవ పరిష్కారాన్ని అందుకున్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు హర్షణీయం

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) ఆవిర్భావ దినోత్సవం-విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో వేడుకగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట్రావు కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ- 16 యేళ్ళుగా ఫెడరేషన్ జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూనే వుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలపడం జర్నలిస్టులందరికీ తియ్యని కబురేనన్నారు. అందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇళ్ళస్థలాల పంపిణీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి సంక్రాంతికల్లా జర్నలిస్టులకు అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం కోసం పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఫెడరేషన్ నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ మాట్లాడుతూ -ఎంతో కాలంగా మనం ఇళ్ళ స్థలాల కోసం ఎదురుచూస్తున్నామని, జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయబోతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇళ్ళ స్థలాల కోసం నిరంతరం ఫెడరేషన్ తరపున అవిశ్రాంత కృషి చేసిన రాష్ట్ర నాయకులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులుగార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అందరికీ స్వీట్లు పాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏపీబీజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఫెడరేషన్ విజయవాడ పశ్చిమ కార్యదర్శి ఫణి, జె.వి.శ్రీనివాసరావు, బాషా తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపునకు ఆమోదం తెలిపిన కాబినెట్‌కు గౌరవనీయులు మనముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్,పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపించి 16 సంవత్సరాలు ఐన సందర్భంగానరసరావుపేటలో స్థానిక లిటిల్‌హార్ట్స్ అనాధ శరణాలయంలో పిల్లలకు భోజనం ఏర్పాటు చేసి, వారితో కలసిభోజనం చేయటం సంతోషంగా ఉంది. ఫెడరేషన్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు జర్నలిస్ట్ సంక్షేమం, సమస్యల పట్ల పోరాడుతూనే ఉంది ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందు కూడా జర్నలిస్ట్ సంక్షేమం, సమస్యలపట్ల చిత్త శుద్ధితో పని చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ టీవీ9 ప్రసాద్, 10 టీవీ అప్పారావు,నెంబర్1 టీవీ షాన్, 99టీవీ జిలాని, 6 టీవీ ఆదం, ఆర్ టీవీ శివ, ఆంధ్రజ్యోతి హరిబాబు పాల్గొన్నారు. ప్రజాశక్తి బుజ్జి, ప్రజాశక్తి కొండలు సహకారం అందించారు. సహకరించిన జర్నలిస్ట్ మిత్రులందరికీ ఫెడరేషన్ తరుపున టీవీ9 ప్రసాద్ ధన్యవాదాలు తెలియపరిచారు.

**17వ వసంతంలోకి ఏపీడబ్ల్యూజేఎఫ్**

వృద్ధుల అనాధ ఆశ్రమంలో పండ్ల పంపిణీ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టఏపీడబ్ల్యూజేఎఫ్ఈ 16 వసంతాలు పూర్తిచేసుకుని 17వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జనావళి స్వచ్ఛంద సేవా సంస్థ వృద్ధుల అనాధ ఆశ్రమ నందు ఏపీడబ్ల్యుజేఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్, సెక్రెటరీ లక్ష్మణ్, కోశాధికారి అధికారి ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 16 వసంతాలు పూర్తిచేసుకుని 17 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కాకినాడ గాంధీనగర్ నందు ఉన్న జనావళి స్వచ్ఛంద సేవా సంస్థ వృద్ధుల అనాధ ఆశ్రమం నందు వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ 16 ఏళ్ళలో జర్నలిస్టుల హక్కుల కోసం, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతర పోరాటం చేయడం జరిగిందని, ఇటు అధికారులతోనూ అటు ప్రజాప్రతినిధులతోనూ మంచి వాతావరణంతో కొనసాగిస్తూ అనేకమంది జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడం జరిగాయన్నారు. జర్నలిస్టుల పట్ల విశేష కృషి చేస్తున్న సంఘం ఏదైనా ఉందంటే అది ఏపీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాకినాడ జిల్లా కోశాధికారి ఎండి అధికార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల నిత్యం పోరాటం చేస్తున్న సంఘం ఏపీడబ్ల్యుజేఎఫ్ అని, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భవ దినోత్సవం ఒక్క రోజు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి జర్నలిస్టులకు ఇళ్ళ పట్టాలు క్యాబినెట్ ఆమోదం ఎంతో శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు వీది గోపీనాథ్, గునిపే శోభన్ బాబు, బిందాన సురేష్, దాసరి శ్రీనివాస్, జిల్లా మీడియా సెక్రెటరీ పుర్రె త్రినాధ్, రాష్ట్ర, జిల్లా నాయకులు బొండాడ భాస్కర్, వల్లూరి నానాజీ, సురేంద్ర, ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

రాష్ట్రంలో జర్నలిస్టుల కలలు సహకారం అవుతున్నాయని,ఏళ్ల నాటి కోరిక నెరవేర్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందని కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య అన్నారు.ఆదివారం ఏపీడబ్ల్యూజేఎఫ్ 16 వార్షికోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని సమాచార కార్యాలయంలో కేక్ కట్టింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ 16 వ వార్షికోత్సవం కేక్ కట్టింగ్ నిర్వహించి జర్నలిస్టుల కు ఇంటిస్థలన్ని ఇవ్వాలని కేబినెట్ లో తీర్మానించడం పై సంతోషం వ్యక్తం చేస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నగర మేయర్ రామయ్య,ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మట్టిలేటి,జిల్లా కార్యదర్శి బి గోరంట్లప్ప, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి హుస్సేన్ ,జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సంక్షేమం కోసం అండగా నిలిచిందన్నారు.ఇలాంటి

వార్షికోత్సవం మరిన్ని జరుపుకోవాలని హర్షం వ్యక్తం చేశారు.అలాగే జర్నలిస్టుల చిరకాల కోరిక ను తీర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మాత్రమే ఉందన్నారు.జర్నలిస్టుల ను వారి సేవలను గుర్తించి సొంతింటి కలను సహకారం చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల కు 3 సెంట్ల స్థలాన్ని కేటాయిస్తూ కేబినెట్ లో నిర్ణయించడం గొప్ప శుభపరిణామం అన్నారు.అలాగే జర్నలిస్టుల కు 3 సెంట్ల స్థలంలో ఇంటిని కూడా నిర్మాణం చేసేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటారని సంక్రాంతి కానుకగా జర్నలిస్టులకు అందిస్తారని మేయర్ బి వై రామయ్య తెలిపారు.త్వరలోనే ఇంటి స్థలాల ప్రక్రియ మొదలు పెట్టి ఇంటి స్థలాన్ని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బసప్ప,నగర అధ్యక్ష కార్యదర్శులు శివ కుమార్,నాగేంద్ర,సీనియర్ జర్నలిస్టులు ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జ్ పానుగంటి చంద్రయ్య, ఎన్ టివి చంద్రశేఖర్,సాక్షి టివి లోకేష్,ఫోటో గ్రాఫర్ జిల్లా నాయకులు వడ్డే శ్రీనివాసులు,జిల్లా నాయకులు డి చంద్ర మోహన్,యూసఫ్ ఖాన్,ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు విద్య సాగర్,రమేష్,సహాయ కార్యదర్శులు సునీల్ కుమార్,శ్రీరాములు,జిల్లా నాయకులు సాక్షి శివ,జమ్మన్న,కుమార్,అనిల్,ఫోటో గ్రాఫర్స్ నాయకులు కుమార్, సుధాకర్, ఆంజనేయులు, రాము, శేఖర్, మధు, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

### ఒంగోలులో

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) 16వ వార్షికోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డ్ లోని శక్తి సదన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళాభ్యుదయ సమితి నాయకురాలు టి అరుణ, రాష్ట్ర కార్యదర్శి వి భక్తవత్సలం, సీనియర్ జర్నలిస్ట్ ఏ సువర్ణ రాజు కోశాధికారి ఎల్ రాజు, జర్నలిస్టులు శ్రీధర్ ,వి కోటయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరులో

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నెల్లూరు నగరంలోని గవర్నమెంట్ ప్రసూతి చిన్నపిల్లల విభాగంలో బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు.

# జర్నలిస్టుల సేవ అభినందనీయం

అనకావల్లిలో అవినీతి, అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు సమాజహితం కోరుతూ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మాజీమంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. ఆదివారం స్థానిక ఉడ్ పేట ప్రభుత్వ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో బిజీగా ఉంటూ కూడా పర్యావరణం పట్ల దృష్టి సారించడం గొప్ప విషయమని అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు సతీష్, రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీ నరసింహారావు ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. కాగా సత్యదేవ్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి వెంకటేష్, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి. కొండలరావు, సీనియర్ పాత్రికేయులు కాండ్రేగుల మోహన్, పైలా రామారావు, కోరిబిల్లి గణేష్ ,బాషా, శేఖర్, పోలిమేర నాగ, నటరాజ్, రామకృష్ణ, సతీష్, మోహన్ రావు, గంగాధర్, సురేష్,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనకాపల్లి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలు

జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లాలోని జర్నలిస్టులకు అండగా నిలవడంతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించామని కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్ అన్నారు. కాకినాడ యుటిఎఫ్ హోం లో ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం సమావేశం అయింది ఈ సమావేశానికి అధ్యక్షత వహించి నవీన్ రాజ్ మాట్లాడుతూ గత పదహారేళ్లుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ పక్షాన అనేకమంది జర్నలిస్టులకు అండగా నిలవడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించిన ఘనత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు జర్నలిస్టులకు అందించేందుకు నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందించామని తెలిపారు.

# ఊపిరాడని ప్రజాస్వామ్యం!

**-విజయ్ ప్రసాద్**

అభ్యుదయకరమైన భారతీయ వార్తా వెబ్సైట్ 'న్యూస్ క్లిక్' పై దాడి చేశారు.

పార్లమెంటు ఉభయ సభల్లో 141 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు.

ఈ రెండు సంఘనలు భారత ప్రజాస్వామ్యంపై తీవ్ర దాడిగా భావించాల్సి ఉంటుంది.

పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 141 మంది సభ్యులను డిసెంబర్ 18, 19 తేదీల్లో సస్పెండ్ చేశారు.

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని పాలక భారతీయ జనతాపార్టీని వీరు విమర్శించం వల్లనే ఈ దుస్సాహసానికి ఒడిగట్టారు.

వీరు 'అభ్యంతర కరంగా వ్యవహరించినందుకు' సస్పెండ్ చేశామని ప్రభుత్వం చెపుతోంది.

బీజేపీకి అనుబంధంగా లేని దాదాపు అన్ని ప్రతిపక్ష పార్టీలు కలిసి 'ఇండియా' కూటమిగా ఏర్పడ్డాయి.

ఇంతమందిని పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయడం 'ప్రజాస్వామ్య హత్య'ని వారు అభివర్ణించారు.

భారత దేశంలో బీజేపీ ప్రభుత్వం 'తీవ్ర నియంతృత్వాన్ని' అమలు చేస్తోందని వారు ఆరోపించారు.

మా అకౌంట్లను ఆదాయపన్ను శాఖ స్తంభింప చేయడం వల్ల ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్తితి ఏర్పడిందని భారతీయ వార్తా వెబ్సైట్ 'న్యూసైక్లిక్' ప్రకటించింది.

ఎందుకంటే ఈ వార్తా వెబ్సైట్ను నిశ్శబ్దంగా మూసివేసేటట్టు చేయాలనే ఇలా చేసింది.

ఆదాయపన్ను శాఖ ఈ వెబ్సైట్ను 'చట్టం పరిధిలో పాలనాపరంగా మూసివేయడానికి' 2021 ఫిబ్రవరి ఎన్ఫో ర్స్ మెంట్ డైరెక్టరేట్ చేత దాడి చేయించింది.

ఆదాయపన్ను శాఖ 2021 సెప్టెంబర్ లో చేసిన పరిశీలననుసరించి ఆ మరుసటి నెల అక్టోబర్ 3వ తేదీన పెద్ద ఎత్తున దాడి చేసిందని 'న్యూస్ క్లిక్' ఎడిటర్లు ప్రకటించారు.

ఫలితంగా 'న్యూస్ క్లిక్' ఎడిటర్ ప్రబీర్ పురకాయస్త, దాని పరిపాలనాధికారి చక్రవర్తిని అరెస్టుచేయడంతో వారిప్పటికీ జైలులోనే మగ్గుతున్నారు.

భారత ప్రజాస్వామ్య శాఖలు

'భారత ప్రజాస్వామ్య శాఖలు క్షీణిస్తున్నాయి' అని 'ద ఎకనమిస్ట్' పత్రిక 2022 ఫిబ్రవరిలో గుర్తించింది.

ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ రెండేళ్ళ తరువాత ఇలా అన్నారు. 'చర్చలు సంప్రదింపుల ద్వారా పాలించడమే ప్రజాస్వామ్యం. ప్రస్తుత పరిస్థితిలో నిర్భయంగా చర్చించినట్టయితే ప్రజాస్వామ్యాన్ని పొందలేక పోతున్నాం. ఓట్లను ఎలా లెక్కిస్తావో అదే ముఖ్యమవుతోంది. అదే ఇప్పుడు పెద్ద సత్యవుతోంది."

"ఈ పరిస్థితిని చూసి ప్రజలిప్పుడు భయపడి పోతున్నారు. గతంలో నేనెప్పుడు ఈ పరిస్థితిని చూడలేదు" అని భారత దేశంలో అత్యంత గౌరవప్రదమైన జర్నలిస్టు, 'ద హిందూ' మాజీ ఎడిటర్ ఎన్. రామ్ అంటారు.

భారత ప్రజాస్వామ్యం క్షీణిస్తోందని, 'న్యూస్ క్లిక్' పైన దాడి నేపథ్యంలో చర్చించాలంటేనే భయపడిపోయే పరిస్థితి ఏర్పడిందని 2023 ఆగస్టులో 'ద 'ప్రాస్పెక్ట్' లో ఎన్.రామ్ రాశారు.

ఈ దాడి 'నా దేశంలో పత్రికా స్వేచ్ఛ ఎంత తక్కువగా ఉందో, దశాబ్ద కాలంగా నరేంద్ర మోడీ 'నవభారతం'లో దాన్ని అవిచ్ఛిన్నంగా ఎంత తగ్గించేస్తున్నారో, 'న్యూస్క్'కు వ్యతిరేకంగా ప్రభుత్వ యంత్రాంగాం తప్పుడు సమాచారంతో దూషణలకు దిగి, భయపడేలా చేస్తోంది' అని ఆయన రాశారు. 'ప్రపంచం దీన్ని భయంతో వీక్షించాలి' అని పేర్కొన్నారు.

అమ్నెస్టీ ఇంటర్నేషనల్, జర్నలిస్టుల పరిరక్షణ కమిటి, రిపోర్టర్స్ విథౌట్ బార్డర్స్ వంటి పది సంస్థలు 'ఆన్ లైన్ విమర్శకులను, పాత్రికేయులను వేధించడం మానుకోవాలి' అని 2022 మేలో ఒక ప్రకటన విడుదలచేశాయి.

ప్రభుత్వ విధానాలను విమర్శించినప్పుడు తీవ్రవాద వ్యతిరేక చట్టాలు,దేశ ద్రోహ చట్టాలను జర్నలిస్టులపైన ఎలా ఉపయోగిస్తోందో ఆ ప్రకటనలో పేర్కొంది.

పెగాసెస్ స్పైవేర్ వంటి గూఢచర్య సాంకేతికతను ఉపయోగించి జర్నలిస్టుల ప్రైవేటుసంభాషణకు కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది.

జర్నలిస్టులపైన భౌతిక దాడులు చేసి భయపెడు తున్నారు.

ముఖ్యంగా ముస్లిం జర్నలిస్టులపైన, జమ్ముకశ్మీర్ గురించిన వార్తలు రాసే జర్నలిస్టులపైన, 2021-22 మధ్య జరిగిన రైతు ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులపైన ఈ దాడులు జరుగుతున్నాయి.

'న్యూస్ క్లిక్' పైన ప్రభుత్వం దాడి చేయడం మొదలు పెట్టినప్పట్టి నుంచి పత్రికలపైన దాడిని మరింత విస్తృతం చేశారు.

ప్రబీర్ పురకాయస్త, చక్రవర్తిలను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసినప్పుడు స్పందించినందుకు జర్నలిస్టు సంఘాలపైన పెద్ద ఎత్తున దాడి చేయడానికి సిద్ధమయ్యారు.

ఈ పరిణామాల పట్ల ద ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసింది.

'నిరంకుశ చట్టాల నీడలో ప్రభుత్వం భయపెట్టే వాతావరణాన్ని కల్పించకూడదు' అని ఎడిటర్స్ గిల్డ్ హితవుపలికింది.

న్యూయార్క్ టైమ్స్ పాత్ర

"మోడీ నాయకత్వంలో భారత పత్రికా రంగం ఏమాత్రం స్వేచ్ఛగా ఉండలేదు" అన్న శీర్షికతో న్యూయార్క్ టైమ్స్ ఒక కథనాన్ని రాసింది.

మార్చి 2020లో ప్రధాన పత్రికల యజమానులతో సమావేశమైన మోడీ "స్పందింపచేసే అనుకూలమైన కథనాలను" మాత్రమే ప్రచురించాలని కోరారు.

కోవిడ్-19 విపత్తు సంభవించినప్పుడు ప్రభుత్వ వైఫల్యాలను భారత పత్రికలు రాస్తే, మోడీ సుప్రీం కోర్టుకు వెళ్ళి ప్రభుత్వ అధికారిక అభిప్రాయాన్ని' తప్పనిసరిగా రాయాలని వాదించింది. ప్రభుత్వ వాదనను తిరస్కరించిన న్యాయస్థానం ప్రభుత్వ అభిప్రాయంతో పాటు తమ వ్యాఖ్యానాలను కూడా రాయవచ్చని స్పష్టం చేసింది.

న్యాయస్థానం ఆదేశాలు దురదృష్టకరమని, పత్రికల్లో ముందస్తు సెన్సార్ షిప్ కు అనుమతినివ్వడమేనని 'ద వైర్' ఎడిటర్ సిద్ధార్థ వరదరాజన్ అన్నారు.

'న్యూస్ క్లిక్' ను చట్టపరంగా మూసేయాలని భారతప్రభుత్వం చర్యలు చేపట్టిన కొన్ని నెలల తరువాత కోవిడ్-19 విపత్తు గురించి, రైతుల ఆందోళన గురించి, రాజ్యాంగం గురించి రిపోర్టర్లు స్వేచ్ఛగా రాసే అవకాశాన్ని 'న్యూస్ క్లిక్' కల్పించింది.

'న్యూస్ క్లిక్' పైన జరిపిన వరుస దాడుల్లో ఎలాంటి చట్టవ్యతిరేకమైనవీ కనుగొనలేకపోయారు.

విదేశాల నుంచి నిధులు వచ్చినట్టు అస్పష్టమైన సూచనలు చేసినప్పటికీ, భారతీయ చట్టాలనను సరించే 'న్యూస్ క్లిక్' కు నిధుల సేకరణ జరుగు తోందని యాజమాన్యం స్పష్టం చేసింది.

'న్యూస్ క్లిక్' పై కేసు చల్లబడుతున్నప్పుడు, 2023 ఆగస్టులో 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక 'న్యూస్ క్లిక్' కు వస్తున్న నిధుల గురించి వ్యతిరేకకంగా అవమానపరిచేలా, ఊహాగానాలతో ఒక కథనాన్ని ప్రచురించింది.

ఆ మరుసటి రోజే ఈ కథనాన్ని 'నేరానికి సాక్ష్యం' గా చూపిస్తూ భారత ప్రభుత్వం 'న్యూస్ క్లిక్' పైన దాడుల పరంపర కొనసాగించింది.

పత్రికాస్వేచ్ఛను భారత ప్రభుత్వం అణచివేస్తోందని 'న్యూయార్క్ టైమ్స్' గతంలో హెచ్చరించిన విషయం మనం మరువకూడదు.

'న్యూయార్క్ టైమ్స్' రాసిన ఈ కథనం 'న్యూస్ క్లిక్'ను భారత ప్రభుత్వం మూసివేసే చర్యలు చేపట్టడానికి అవకాశాన్ని కల్పించింది.

దాని ఫలితంగానే ఆదాయపు పన్ను శాఖ ద్వారా వీరిప్పుడు దాడులు చేస్తున్నారు.

తలకిందులుగా ప్రపంచం

డిసెంబర్ 13వ తేదీన పార్లమెంటులో ఆగంతకులు చొరబడిన సంఘటన నేపథ్యంలో రక్షణ ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని కోరిన 141 మంది పార్లమెంటు సభ్యులను నిందితులుగా మార్చేశారు.

నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం అరికట్టలేకపోవడానికి, మణిపూర్ లో జాతుల మధ్యఘర్షణను నివారించలేక పోవడానికి నిరసనగా ప్రెస్ గ్యాలరీ నుంచి ఇద్దరు పార్లమెంటులోకి దూకి పొగ క్యాండిళ్ళను విసిరేశారు.

బీజేపీ పార్లమెంటు సభ్యుడు ప్రతాప్ సింహ ద్వారా పొందిన పాసులతోనే వారు పార్లమెంటులోకి ప్రవేశించారు.

అలాంటి వారికి పాసులిచ్చిన పార్లమెంటు సభ్యుడిని మాత్రం సస్పెండ్ చేయలేదు.

ప్రతిపక్ష నాయకులను సస్పెండ్ చేయడానికి బీజేపీ ఈ సంఘటనను ఉపయోగించుకుందే తప్ప ఈ సంఘటనను మాత్రం ఖండించలేదు.

పొగ బాంబులు విసిరిన ఇద్దరూ ఏ రాజకీయ పార్టీకి చెందిన వారు కాదు సరికదా, ప్రతిపక్ష పార్టీలతో ఎలాంటి సంబంధం ఉన్నవారు కూడా కాదు.

ఒక అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగాన్ని పోగొట్టుకున్న మనోజ్ .డి తన కుటుంబాన్ని చూసుకోవడం కోసం విదేశాల నుంచి తిరిగి వచ్చేశాడు.

ఆర్థిక కారణాల వల్ల స్కూల్లోనే చదువు మానేసిన సాగర్ శర్మ టాక్సీ నడుపుతున్నాడు.

నీలం ఆజాద్ ఎం.ఏ. ఎంఈడీ.,చదివి ప్రయత్నించినా ఉద్యోగం రాలేదు.

మోడీ భారతదేశంలో యువతీ యువకులు నిరాశలో ఉన్నారు. వారికెటువంటి రాజకీయ సంబంధాలు లేవు.

తమ బాధను సహజమైన ప్రజాస్వామిక పద్ధతిలో వ్యక్తీకరించాలని ప్రయత్నించినా వీలు కాలేదు. సమాజ సంక్షోభంలో భాగం వారు నిరాశతోనే ఈ సాహసానికి ఒడిగట్టారు. 'న్యూస్ క్లిక్' పైన ప్రభుత్వ దాడి కానీ, పార్లమెంటు సభ్యుల సస్పెన్షన్ కానీ ఆ సంక్షోభంలో భాగంగానే చూడాలి. ఈ పరిణామాల ఫలితంగా భారత దేశంలో ప్రజాస్వామ్యానికి ఉక్కపోతతో ఊపిరాడడం లేదు.

**'న్యూస్ క్లిక్' సౌజన్యంతో**

**నేటి 'మన తెలంగాణ'లో వచ్చిన కథనం**

**అనువాదం : రాఘవశర్మ**

# జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు జీవోకు సవరణ చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రివర్గం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేస్తోందని

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించే నియమనిబంధనలకు సంబంధించిన ఉత్తర్వులలో కొన్ని సవరణలు చేయాలని కోరుతూ గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దులేటి నగర అధ్యక్షులు శివకుమార్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర,ఉపాధ్యక్షులు రమేష్ లు కలెక్టర్ కార్యాలయంలో ఆయనకు వినతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా శాఖల నుంచి వచ్చిన అభిప్రాయాలు రాష్ట్ర కమిటీ నిర్ణయాలు మీకు మీడియా చైర్మన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.అందులో భాగంగా ప్రధానంగా ఉన్న సమస్యలు

1. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలకు సంబందించిన నిబంధనల్లో 60/40 ని రద్దు చేసి జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా నామ మాత్రపు ధరకు ఇవ్వాలి.

2. రాష్ట్ర కేంద్రంలో ఐదు సంవత్సరాలు, జిల్లాలో మూడు సంవత్సరాల అనుభవం గల జర్నలిస్ట అందరికీ ఇంటి స్థలం కేటాయించేందుకు వీలుగా నిబంధన సవరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. దరఖాస్తు చేసుకునేవారు అక్రెడిటేషన్ లేదా యాజమాన్యం ఇచ్చే నియామక ఉత్తర్వు పరిగణనలోకి తీసుకోవాలి. చాలా మంది జర్నలిస్టుల కు నియోజకవర్గానికి 2 అక్రిడేషన్ లో భాగంగా జిల్లాల్లో చాలా మందికి అక్రిడేషన్ కార్డులు మంజూరు కాలేదు.అందుకు గాను యాజమాన్యం ఇచ్చే నియామక ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోవాలని అలాగే ఏర్పాటుచేసిన కమిటీలు వాటిని పరిశీలించి అర్హతను ధృవీకరించేందుకు అనుమతించాలి. ప్రభుత్వ ఉత్తర్వులు త్వరితగతిన అమలుపరిచేందుకు వీలుగా రాష్ట్రస్థాయిలో సమాచార శాఖ కమిషనర్ నేతృత్వంలో యూనియన్ల ప్రతినిధులు, లేదా సీనియర్ జర్నలిస్టులతో కమిటీ ఏర్పాటు తప్పనిసరి అని భావిస్తున్నాం.

3. దరఖాస్తుల స్వీకరణకు గడువు 15 రోజులకు పరిమితం చేయాలి. వాటి స్క్రూటినీ తదితర అంశాలు వెంటనే పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలి.

4. జర్నలిస్టుల ఆర్థికస్థితి గతులను పరిగణనలోకి తీసుకుని నామమాత్రపు ధరకు ఇంటిస్థలం కేటాయించి నిర్మాణాలు చేపట్టేవారికి జగనన్న హౌసింగ్ కాలనీల లాగే సదుపాయం కల్పించే ఏర్పాటు చేయాలి. గతం లోని ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇంటిస్థలం గృహనిర్మాణ సహకార సొసైటీల ద్వారా కేటాయించిన

### మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేనికి వినతి

సందర్భంలో భూమి ధర నామమాత్రంగా ఉండేవిధంగా నిర్ణయించిన విషయం ఈ సందర్భంగాగుర్తుచేస్తున్నాం. జర్నలిస్టుల కాలనీలు అభివృద్ధి చేసే విషయంలో కూడా రోడ్లు, మంచినీరు, మురు గునీటి పారుదల వ్యవస్థ, విద్యుచ్ఛక్తి సదుపాయాలను కల్పించాలని కోరుతున్నాం.

5. జర్నలిస్ట ప్రాతిపదికన ఇస్తున్న సదుపాయం కనుక ఇతర నిబంధనలు లేకుండా చూడాలి. ప్రభుత్వం నుంచి ఇంటిస్థలం పొందినవారు ఆ పథకం నుంచి వైదొలిగినవారికి జర్నలిస్టులకు ఇచ్చే ఇంటిస్థలం పొందే అవకాశం కల్పించాలి.

6. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజనేతర జర్నలిస్టులు స్థానికంగా ఇంటిస్థలం పొందే అవకాశం 1/70 చట్టం మూలంగా లేకుండా పోతుంది. వారికి సమీపంలోని మైదాన ప్రాంతంలో ఇంటిస్థలం కేటాయించేందుకు వీలుగా నిబంధన కల్పించాలి. పైన సూచించిన సవరణలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుని రాష్ట్రంలోని జర్నలిస్టుల సుదీర్ఘ నిరీక్షణకు చరమగీతం పాడాలని కోరారు. జర్నలిస్టులు ప్రస్తావించిన సమస్యలపై సి.రాఘవాచారి మీడియా అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తామన్నారు.

# సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం

## ఏ.పి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 16వ వార్షికోత్సవ వేడుకల్లో డిఎస్పి జనార్ధనరావు

తెనాలి: సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం అని జర్నలిస్టుల సేవలు అభినందనీయమని డిఎస్పీ బి . జనార్ధనరావు అన్నారు . ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 16 వార్షికోత్సవ వేడుకలు తెనాలిలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కుర్రా శ్రీను ఆధ్వర్యంలో అనాధలకు అన్నదానం చేసారు . కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్పీ పాల్గొన్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఫెడరేషన్ పనిచేస్తుందని , 16 వ వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయం అన్నారు . కుర్రా శ్రీను సేవలను ప్రశంసించారు . బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ మహాత్మగాంధీ సేవా శాంతి ఆశ్రమంలో వృద్ధులకు జరిగిన అన్నదాన కార్యక్రమంలో తాలూకా ఎస్.ఐ సి. హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు . ఫెడరేషన్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు చేస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారిని సత్కరించారు . రామలింగాచారి ఫెడరేషన్ సభ్యులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం ఫెడరేషన్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టులు బచ్చు సురేష్ బాబు , ఎస్.ఎస్ . జహీర్ ను ఫెడరేషన్ సభ్యులు సత్కరించారు . గత 16 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమానికి ఫెడరేషన్ అలుపెరగని పోరాటాలు ని జర్నలిస్టుల సమస్యల పరిష్కరించడంలో ముందుంటుందని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ , డివిజన్ కార్యదర్శి డి . కోటేశ్వరరావు , నియోజకవర్గ అధ్యక్షుడు అంబటి శ్యామ్ సాగర్ , కార్యదర్శి పుట్ట పున్నయ్య , వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎం . సుబ్బారావులు అన్నారు . కార్యక్రమంలో నాయకులు జి . ప్రకాశరావు , అచ్చుత సాంబశివరావు , బి . చంద్రమోహన్ సభ్యులు వి . లక్ష్మణరావు , ఉనం భూషణరావు , మునిపల్లి శ్రీకాంత్ , ఎం . ప్రసాద్ , డి . రవికిరణ్ , అత్తోట సంజయ్ , ఎస్.జె శ్యామ్యూల్ , ఎం . బాస్కర్ , కరేటి సాంబశివరావు , యు . కోటేశ్వరరావు , దాసరి వెంకటేశ్వరరావు . కె . కృష్ణ , బి . ప్రవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

---

# సందడిగాఏపీడబ్ల్యూజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

జంగారెడ్డిగూడెంలో నిరంతర శ్రామికులు పాత్రి కేయులని వారిశ్రమకు తగిన గుర్తింపు, ఆదా యాన్ని పొందలేక పోతు న్నారని ప్రముఖ విద్యావేత్త అలుగు ఆనంద శేఖర్ విశ్లేషించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులసమాఖ్య (ఏపిడబ్ల్యూజె ఎఫ్) 16 వ వార్షికోత్సవం ఆదివా రం స్థానిక ప్రియదర్శిని కళాశాలలో మీడియా హౌస్ ఆధ్వర్యంలో జరిగింది. గొల్లమందల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ప్రియదర్శిని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.అలుగు ఆనంద శేఖర్,సీనియర్ జర్నలిస్ట్ కె ఎస్ శంకర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలుగు మాట్లాడుతూ ఎపి డబ్ల్యూ జె ఎఫ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘం అన్నారు. ఈ సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న కృషి అభినందనీయం అన్నారు. ఇతర వృత్తుల తో పోలిస్తే జర్నలిజం పవిత్ర మైనది పేర్కొన్నారు.ప్రభుత్వం 5 ఏళ్ళు అనుభవం తో అక్రిటిడేషన్ ఉన్న వారికి ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించడం సంతోషం అన్నారు.ఆయి తే మిగతా వర్గాలతో పోలిస్తే పాత్రికేయులకు అన్యా యం జరుగు తుందని ఆవేదనను వ్యక్తంచేశారు. రోజంతా తమ వృత్తి కోసం శ్రమించే వారు మీడియా అని కొనియాడారు. పాత్రి కేయుల సంఖ్య పెరిగింద ని పని చేసే వారిని గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అలాగే పాత్రికేయులు నిబద్ధతతో,సంఘ నిబంధనలు పాటిస్తూ సమిష్టిగా ఉండాలని చూచించారు. సీనియర్ జర్నలిస్ట్ శంకరరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం తో పాటు తెలంగాణా మాదిరిగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని కోరారు. యాభై ఏళ్ళ నిండినా,20 ఏళ్ళు సర్వీసు పూర్తి చేసినా రూ5 వేలు పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు.

# జర్నలిస్టు దామోదర్ ఆత్మహత్య



మరో కలం ఆత్మహత్యకు బలయింది. శ్రీకాకులం జిల్లా లావేరు సాక్షి టివి విలేకరి దామోదర్ పురుగుల మందు తాగి డిసెంబరు 29న రణస్థలంలో ఆత్మహత్య చేసుకున్నారు. ఎచ్చెర్ల శాసనసభ్యులు గొర్లె కిరణ్‌కుమార్, స్థానిక నాయకుడు లంకలపల్లి గోపిల వేధింపుల కారణంగానే ఈ ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు చనిపోయే ముందు రాసిన లేఖలో పేర్కొన్నారు. జి.దామోదర్ గత పదిహేను సంవత్సరాలుగా సాక్షి సంస్థలో లావేరు విలేకరిగా పనిచేస్తున్నారు. ఆయన వయసు 45 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన భార్య అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఆయన మృతికి దారితీసిన పరిస్థతులపై సమగ్ర విచారణ జరిపాంచాలని జర్నలిస్లులు కోరుతున్నారు. ఈ సంఘటన మొత్తం జర్నలిస్టులను ఒక్కసారిగా కలవరానికి గురిచేసింది.

బలహీనంగా ఉన్నవారు ఆత్మహత్యలు చేసుకుంటారని అంటారు. సమాజానికి దిశానిర్దేశం చేసే వృత్తిలో ఉండేవారు కూడా అందుకు మినహాయింపు కాదని ఇటీవలి సంఘటనలు రుజువు చేస్తున్నాయి. అందుకు మరో ఉదాహరణే శ్రీకాకుళం జిల్లా లావేరులో సాక్షి విలేకరి దామోదర్ ఆత్మహత్య. ఆత్మహత్యలకు కారణాలు ఏవైనప్పటికీ విలేకరుల్లో ఇటువంటి సంఘటనలు గతంలో ఎప్పుడూ వినలేదు, జరగలేదు. కానీ కొవిడ్ అనంతర కాలంగా గత సంవత్సరంలో వరుసగా ఒకరి తరువాత మరొకరు తెలుగు రాష్ట్రాల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ పరిస్థితిపై మొత్తం జర్నలిస్టు లోకం ఆందోళన వ్యక్తం చేస్తోంది. మీడియాలో ఇలాంటి పరిస్థితికి కారణాలేమిటనే ప్రశ్న తలెత్తుతున్నది. ఈ పరిస్థితి మార్చేందుకు మొత్తం మీడియాతో పాటు ప్రభుత్వం కూడా తమ వంతు ప్రయత్నం సాగించాల్సి ఉంది.

శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం సాక్షి విలేఖరి దామోదర్ ఆత్మహత్య పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తోంది. దామోదర్ మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ సాక్షి విలేఖరి దామోదర్ ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరపటం అవసరమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భావిస్తోంది. ఇటీవల కాలంలో తెలుగు నాట సంభవిస్తున్న వివిధ సంఘటనల్లో జర్నలిస్టులు ఆత్మహత్యలు చేసుకోవడం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితి పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించటం తక్షణ కర్తవ్యంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. లావేరు విలేఖరి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఫెడరేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.

ఇటీవలకాలంలో మీడియాలోని పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మొత్తం పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్‌ను నియమించడం సముచితంగా ఉంటుందనే అభిప్రాయం ఫెడరేషన్‌తో పాటు నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) ప్రభుత్వాన్ని కోరింది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జిఓను సవరించండి

**ఐఅండ్‌పిఆర్ కమిషనర్‌కు ఎపిడబ్ల్యుజెఎఫ్ నేతల వినతి**

జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు జీవోకు సవరణలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యాన గురువారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు ప్రభుత్వం మంత్రివర్గంలో తీర్మానించి జిఒ జారీ చేయడం పట్ల ఎపిడబ్ల్యుజెఎఫ్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకట్రావు, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ తదితరులు కమిషనర్‌ను ఆయన ఛాంబర్లో కలిసి వినతిపత్రం సమర్పించారు. అయితే ప్రభుత్వం జారీ చేసిన జిఒలో పెట్టిన నిబంధనలు అసలు లక్ష్యానికి భిన్నంగా ఉన్నాయని, అందువల్ల వాటిని సవరించాలని నేతలు కోరారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఈ ప్రక్రియను తర్వగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుకు లేదా భార్య/భర్తకు ఇంటి స్థలం ఉన్నా, గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలం ఉన్నా ప్రస్తుతం ఇవ్వకూడదన్న నిబంధన ఎత్తివేయాలని కోరారు. గతంలో స్థలం పొందిన వారు ఆ పథకం నుండి వైదొలిగితే వారికీ ఇవ్వాలని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణకు గడవును 15 రోజులకు పరిమితం చేయాలని, వాటి స్క్రూటినీ తదితర అంశాలను వెంటనే పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థలం ఖరీదులో 60-40 రేషియోను సవరించి, నామమాత్రపు ధరకు కేటాయించాలని, ఆ స్థలంలో నిర్మాణం చేపట్టే వారికి తగిన రుణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాలు జర్నలిస్టులకు కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా ఇంటిస్థలం, గృహ నిర్మాణం కేటాయించినప్పుడు భూమి ధర నామమాత్రంగా ఉండేదని గుర్తుచేశారు. జర్నలిస్టు కాలనీల అభివద్ధికి రోడ్లు, మంచినీరు, డ్రైనేజి, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. 1/70 చట్టం కారణంగా గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజనేతర జర్నలిస్టులు స్థానికంగా ఇంటిస్థలం పొందే అవకాశం లేకుండా పోతుందని, వారికి సమీపంలోని మైదాన ప్రాంతంలో కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నగర నాయకులు వి.హెచ్.రాజు, వి.యు.ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఏలూరు జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

ఏలూరు జరుగనున్న ఫెడరేషన్ జిల్లా మహాసభలను విజయవంతం చేసేందుకు జిల్లా కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలవడంతో పాటు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లోని కమిటీల తమ ప్రాంతాల్లోని నాయకుల చేతుల మీదుగా ఫెడరేషన్ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు. మహాసభల నిర్వహణ నిమిత్తం వారి సహకారాన్ని అర్థించారు. దెందులూరు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా మహాసభల సందర్భంగా దెందులూరు నియోజకవర్గ ఏపిడబ్ల్యూజేఎఫ్ జిల్లామహాసభ పోస్టర్స్‌ను ఏలూరులోని ఎమ్మెల్యే నివాసంలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆవిష్కరించారు. ఏపి డబ్ల్యూజేఎఫ్ ఏలూరు జిల్లా కమిటీ నేతృత్వంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సయ్యద్ జాబీర్, కె సోమశేఖర్, దెందులూరు నియోజకవర్గ ఏపిడబ్ల్యూజే ఎఫ్ యూనియన్ అధ్యక్షులు ఎస్ రుషిరావు, వైస్ ప్రెసిడెంట్ చింతపల్లి శ్రీనివాస్, కార్యదర్శి తోట వెంకట్రావు, కోశాధికారి దర్శి సత్యనారా యణ, ఏలూరు నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు హరీష్, ఎర్లీపోస్ట్ ఎడిటర్ పిల్లి మిల్టన్ ప్రతాప్, సిహెచ్ ప్రతాప్, సజ్జి మ్యాథ్యూస్ ,తదితరులు పాల్గొన్నారు. నూజివీడు, చింతలపూడి నియోజకవర్గాలలో ఫెడరేషన్ మహాసభల గురించి పెద్దఎత్తున ప్రచారం సాగించారు.




# జర్నలిస్టుల సేవలో ఎపిడబ్ల్యుజెఎఫ్

### ఘనంగా ఏలూరు జిల్లా మహాసభ

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఏలూరు జిల్లా మహాసభ ఏలూరులో ఘనంగా జరిగింది. ఏలూరులోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న గిరిజన భవన్లో ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఏలూరు మహాసభ ప్రథమ మహాసభ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ళ నాని, వైసీపీ సీనియర్ నేత కొఠారు రామచంద్రరావు, ఏలూరు ఎస్ ఎన్ ఆర్ ఎస్టేట్స్ అధినేత ఎస్ఎంఆర్ పెద్దబాబు పాల్గొన్నారు ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు హాజరై రాష్ట్రంలో ఫెడరేషన్ నిర్వహిస్తున్న కార్యకలాపాల గురించి వివరించారు. ఫెడరేషన్‌ను బలోపేతం చేయడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చుని స్పష్టం చేశారు. ఈ సభను ఉద్దేశించి ఆళ్ల నాని మాట్లాడుతూ కరోనా భయంకర పరిస్థితుల్లో కూడా తమ వృత్తిని కొనసాగించి మరణాన్ని జయించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించడంలో దేశంలోనే తమలైన పాత్ర పోషించిన పాత్రికేయులందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల నిర్మాణానికి ప్రవేశపెట్టిన జీవో ప్రకారంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ స్థలాలు ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి కోరుతామని హామీ ఇచ్చారు. అర్హులైన పాత్రికేయులు అందరికీ ఇల్లు నిర్మించే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. పాత్రికేయులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వాటి పరిష్కారానికి ముందుంటారని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఏలూరు జిల్లా కమిటీకి ఆళ్ల నాని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొఠారు రామచంద్రరావు మాట్లాడుతూ జర్నలిస్టులంటే దెందులూరు ఎమ్మెల్యే అబ్బాయి చౌదరికి, ఆయన కుటుంబానికి ఎంతో ప్రేమ అన్నారు. అందరితో ఆప్యాయంగా ఉంటామని జర్నలిస్టు స్థాయి నుంచి ఎదిగి ఎందరో రాజకీయ నాయకులయ్యారని, మరెన్నో ఉన్నత మదవులు అధిష్టించాలని, ఎంతోమంది వివిధ రాజకీయ పార్టీల్లో ప్రధాన స్థాయిలో నాయకులు ఎదిగి ఎదిగారని ఆయన ప్రస్తావించారు. జర్నలిస్టుల ఉనికిని చాటే విధంగా ప్రతి జర్నలిస్టు ఎదగాలని కోరుకుంటున్నాను అన్నారు. అనంతరం ఏలూరు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఏలూరు జిల్లా అధ్యక్షులుగా ఎస్టీ జబీర్ కార్యదర్శిగా వైవి హరీష్ ఉపాధ్యక్షులుగా కే సోమశేఖర్‌తో పాటు మరో ఆరుగురిని ఎన్నుకున్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి ప్రతినిధులను ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడుగా పి ప్రసాద్ ను ఎన్నికయ్యారు. ఈ మహాసభకు



## ఏపిడబ్ల్యుజెఎఫ్ ఏలూరు జిల్లా నూతన నాయకత్వం



ఏలూరు జిల్లా ఏపిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులుగా ఎన్నికైన జబీర్



ఏలూరు జిల్లా ఏపిడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శిగా ఎన్నికైన హరీష్

ఏలూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి వివిధ పత్రికల్లో సాటిలైట్ చానల్స్‌లో పనిచేస్తున్న దాదాపు 400 మంది పాత్రికేయులు హాజరయ్యారు. ఏలూరు జిల్లాలో ఉన్న పలువురు పార్టీ ముఖ్య నేతలు కూడా పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కే శంకర్రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు వి నవీన్ రాజు, జిల్లా అడ్డా కమిటీ సభ్యులు కే బాలశౌరి, ఎన్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు, నంద్యాల కన్వీనింగ్ కమిటీల ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం ఆదేశం మేరకు ఉమ్మడి జిల్లాల్లో కార్యవర్గ సమావేశాలు నిర్వహించి కొత్తగా ఏర్పాటైన జిల్లాల పేరుతో కన్వీనింగ్ కమిటీలు ఏర్పాటు చేయడంలో భాగంగా కర్నూలు ఉమ్మడి జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించిన నాయకులు హాజరయ్యారు. కర్నూలు ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం డిసెంబర్23న కర్నూలు నగరంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి టీ మద్దులేటి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సమావేశంలో మొదట జిల్లా కార్యదర్శి బి గోరంట్లప్ప కార్యక్రమాల నివేదికను, సంఘ నిర్మాణాన్ని వివరించారు. కర్నూలు, నంద్యాల జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వం చేర్పించేందుకు, నియోజకవర్గ మహాసభలను పూర్తి చేయడంతో పాటు జిల్లా మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు ఈ సమావేశంలో కన్వీనర్లు, కో కన్వీనర్లును ఎన్నుకోవడం జరిగింది. 2024 సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టే బాధ్యత కూడా ఈ కమిటీ చేపట్టి నిర్వహిస్తుంది. ఇప్పటికే కర్నూలు జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గ కమిటీలు మినహా మిగిలిన జిల్లాలో కమిటీల ఏర్పాటు పూర్తయింది. నంద్యాల జిల్లాలో రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన నియోజకవర్గ కమిటీలు ఏర్పడ్డాయి. కనుక మిగలిన నియోజకవర్గాల్లో కమిటీల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి వాటిని పూర్తి చేసి పని చూడాలని సమావేశం నిర్ణయించింది. అనంతరం వీలైనంత త్వరగా రెండు జిల్లాల మహాసభలను ఏర్పాటు చేయడం ద్వారా పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు కావడమే కాక కార్యక్రమాల నిర్వహణ మరించ చురుకుగా సాగేందుకు వీలుంటుందని సమావేశం భావించింది. కర్నూలు జిల్లా కన్వీనర్‌గా కె నాగేంద్ర, కో కన్వీనర్‌గా రమేష్ ను, నంద్యాల జిల్లాకు జి మద్దయ్య, కో కన్వీనర్‌గా శివలు ఎన్నికయ్యారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోని ఆయా నియోజకవర్గ నాయకులు కన్వీనింగ్ కమిటీలో ఉంటారని చేసిన తీర్మానాన్ని సమావేశం చప్పట్ల ద్వారా ఆమోదించింది. గత కమిటీలో ఆఫీస్‌బేరర్లుగా పనిచేసినవారు, కార్యవర్గంలో ఉన్నవారు ఆయా జిల్లాల కన్వీనింగ్ కమిటీల సమావేశాలకు హాజరై కార్యక్రమాలు మరింత బాగా జరిగేందుకు తోడ్పడాలని సమావేశం అభిప్రాయపడింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి గోరంట్లప్ప, జిల్లా సీనియర్ నాయకులు డి హుస్సేన్, పి యూసుఫ్ ఖాన్, డి చంద్రమోహన్, కర్నూలు నగర అధ్యక్షుడు శివ , ఉపాధ్యక్షుడు రమేష్ ,ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు షబ్బీర్ బాషా,ఆలూరు నియోజకవర్గ కార్యదర్శి కృష్ణ, కోడుమూరు నియోజకవర్గ నాయకులు బడేసాహెబ్, పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి నీలం సత్యనారాయణ, నగర ఉ పాధ్యక్షుడు విద్యా సాగర్ ,నంద్యాల పట్టణ అధ్యక్షుడు శివకుమార్ ,కార్యదర్శి జగన్ మోహన్ ఫెడరేషన్ నాయకులు మౌలాలి, మధు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెకు ఏపీడబ్ల్యూజేఎఫ్ మద్దతు




గత 18 రోజులుగా అలుపెరగని పటిమతో సమ్మె చేస్తున్న అంగన్వాడీల కు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. శుక్రవారం ధర్నా చౌక్ లో సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు నగర అధ్యక్షులు శివ కుమార్ అధ్యక్షతన ర్యాలీగా వెళ్లి అంగన్వాడీల దీక్ష శిబిరంలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర,కో కన్వీనర్ రమేష్, సీనియర్ నాయకులు చిన్న రామాంజనేయులు,జిల్లా నాయకులు ఎం. యు వినయ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల కు ప్రకటించిన విదంగా తెలంగాణ కంటే 1000 రూపాయలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ఇప్పుడు వేతనం ఎందుకు సరిపోవడం లేదని అంగన్వాడీలు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చలన్నారు. అంగన్వాడీలు చేస్తున్న ఈ సమ్మెకు ఎప్పుడు ఏపీడబ్ల్యూజేఎఫ్ అండగా మద్దతుగా నిలుస్తుందన్నారు. నిర్విరామంగా చేస్తున్న అంగన్వాడీల ఐక్యతకు వారి పోరాటానికి బాసటగా నిలిచిన కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ డిమాండ్లను నెరవేర్చేదాక ఈ సమ్మెను విరమించకుండా సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు బ్రహ్మయ్య, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

18వ రోజు అంగనవాడి వర్కర్లు ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు పత్తికొండ తాలూకా ఏపీడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి



రాముడు ఉపాధ్యక్షులు రవిచంద్ర జిల్లా నాయకులు చక్రాల రాముడు సీనియర్ జర్నలిస్ట్ గిద్దయ్య మద్దతు పలికారు ఈ సందర్భంగా అంగనవాడి వర్కర్లు ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు వర్కింగ్ జర్నలిస్టులు పూర్తి మద్దతుగా వారి సమస్యలను ప్రజలకు తెలియజేసే విధంగా వార్తలను ప్రచురిస్తామని వారి న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం తీర్చేంతవరకు వారికి పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గము అంగన్వాడీ మహిళల దీక్షకు సంఘీభావం తెలుపుతున్నా ఏ.పీ.డబ్ల్యు.జే.ఎఫ్ జర్నలిస్టులు

## అంగన్వాడిల సమ్మెకు ఏపీడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం

అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సంఘీభావం తెలిపారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఏపిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి సూర్య నరసింహారెడ్డి మండల గౌరవ అధ్యక్షులు రఘురామిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నేను సైతం మధు ,సీనియర్ జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి వెంకటేశ్వర్లు, ఈనాడు వెంకటరాముడు, నగేష్, 10టీవీ శ్రీకాంత్, విశ్వ జ్యోతి రిపోర్టర్ వెంకటరాముడు మా వారధి బాలయ్య లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు 18 రోజుల నుండి అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు నిరవధిక సమయస్ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు




నంద్యాల జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అంగన్వాడి నిరసన దీక్షలకు మద్దతు తెలిపిన నంద్యాల ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

# ప్రపంచం పట్టించుకోవలసిన భారత కథలు

రానా అయూబ్ జర్నలిస్ట్

సంచలనాత్మక రహస్య పరిశోధనా కథనం 'గుజరాత్ ఫైల్స్' పుస్తక రచయిత రానా అయ్యూబ్ ఈ సంవత్సరం జాన్ అబుషాన్ అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ పురస్కారం పొందారు. అమెరికాలో 115 సంవత్సరాలుగా నడుస్తున్న జర్నలిస్టుల సంస్థ నేషనల్ ప్రెస్ క్లబ్ నెలకొల్పిన ఈ పురస్కారం అందుకున్న తొలి భారతీయ జర్నలిస్టుగా రానా అయ్యూబ్ డిసెంబర్ 8న వాషింగ్టన్ లో చేసిన పురస్కార స్వీకార ఉపన్యాసం.

అందరికీ శుభ సాయంకాలం.

బహుశా ఇది నాకు సురక్షితమైన స్థలం. ఈ గది నిండా ఉన్న జర్నలిస్టులు నన్ను అర్థం చేసుకోగలరు. నా మాటల్లో ఏదో ఒకదాన్ని బైటికి లాగి నా మీద రాజద్రోహ నేరమో, దేశం మీద యుద్ధం ప్రకటించిన నేరమో ఆపాదించబోరు. నాకు ఈ గౌరవం ఇచ్చినందుకు నేషనల్ ప్రెస్ క్లబ్ కు, జెన్ కు, బిల్ కు ధన్యవాదాలు.

ఈ సంవత్సరం అబుషాన్ పురస్కారం నాకు ఇవ్వనున్నామని చెప్పడానికి ఫోన్ చేసినప్పుడు, ఒకరకంగా చెప్పాలంటే నేను అజ్ఞాతంలో, దాక్కొని ఉన్నాను. అప్పుడే నా జర్నలిస్టు మిత్రుడొకరు, ఒక కేసులో నాతోపాటు సహనిందితుడు, జైలు కటకటాల వెనక్కి తోయబడ్డారు. ఆయన చేసిన నేరమల్లా నాలుగు సంవత్సరాల కింద ఒక ట్వీట్ చేయడం మాత్రమే. ఎంత విచిత్రమైన ప్రపంచంలో ఉన్నామంటే మూకుమ్మడి హత్యాకాండలకు సారథ్యం వహించినవారేమో ఘనకీర్తి పొందుతున్నారు. అధికారాన్ని ఎదిరించి సత్యం మాట్లాడినవారేమో దాగి ఉండవలసి వస్తోంది. మనం ఎటువంటి కాలంలో జీవిస్తున్నామో సూచిక ఇది.

నాకు అందిన ఈ అతి పెద్ద గౌరవానికి నేను వాషింగ్టన్ పోస్ట్ కు కృతజ్ఞతలు చెప్పదలచాను. ఆ పత్రిక కష్టకాలంలో నాకు తోడుగా నిలిచింది. భారతదేశంలో నేను పని చేసిన సంస్థల జర్నలిస్టులు, అత్యున్నత శ్రేణి సంపాదకులు 2014లో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత నేనంటూ ఒక మనిషిని లేనట్టే ప్రవర్తించారు. అటువంటి కష్టకాలంలో వాషింగ్టన్ పోస్ట్ నా రచనలు ప్రచురించి, నాకు వెన్నుదన్నుగా నిలబడింది.

నేనీ పురస్కారాన్ని ఇవాళ మన మధ్య లేని ఒక వ్యక్తికి అంకితం చేయదలచాను. ఆమె పేరు శిరీన్. హత్యకు గురైన జర్నలిస్టు. శిరీన్ చనిపోవలసిన అవసరం లేదు. హత్యకు గురి కావలసిన అవసరం లేదు. ఆమె మనందరి లాగనే ఈ గదిలో మన మధ్య ఉండవలసింది. ఆమె తన జీవితంతోనూ మరణంతోనూ మానవహక్కుల ప్రపంచపు కపటత్వాన్ని, ద్వంద్వ స్వభావాన్ని బహిర్గతం చేసింది. అది మనందరమూ అంగీకరించవలసిన సత్యం. ఇదివరకెన్నటి కన్న ఎక్కువగా ఈ క్షణాన మనం అర్థం చేసుకోవలసిన సత్యం అది.

నేను అమెరికాకు వచ్చినప్పుడల్లా, భారతదేశం నుంచి వచ్చానని చెప్పగానే, ఇక్కడి వాళ్లు మా దేశం గురించి మాట్లాడతారు. 'ఓహ్, మీరు ఆయుర్వేదపు దేశం, ధ్యానపు దేశం, యోగ దేశం నుంచి వచ్చారా' అని అడుగుతారు. అవును, అది పాములను ఆడించేవారి దేశం. కాని నేను ప్రపంచంలోల్లా పెద్ద ప్రజాస్వామ్యమైన నూట ముప్పై కోట్ల ప్రజల దేశం నుంచి వచ్చాను. అందులో ఇరవై రెండు కోట్ల మంది ముస్లింలు మహా మారణకాండ అంచుల్లో ఉన్నారు.

'రానా, భారతదేశంలో ఏం జరుగుతోంది' అని అమెరికా విదేశాంగశాఖ అత్యున్నతాధికారులు, ఇతర అధికారులు నన్ను అడుగుతూ ఉంటారు. 'నాకన్నా మీకే ఎక్కువ తెలుసు' అని జవాబిస్తాను. అప్పుడు వాళ్లు, "అవునవును, భారతదేశంలో ఏం జరుగుతున్నదో మాకు తెలుసు. కాని తెలుసు గదా, ద్వైపాక్షిక సంబంధాల ఒత్తిళ్లు...చైనా, రష్యా కోణాలు...' అని నసుగుతారు. అంటే మానవహక్కులకు లెక్కలేదన్నమాట. జర్నలిస్టులు హత్యకు గురైనా లెక్కలేదన్నమాట.

ఇంకొక విచిత్రం చూడండి. రెండువారాల కింద సౌదీ అరేబియా రాకుమారుడు మహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్ అమెరికా పర్యటనకు వచ్చినప్పుడు, ఆయనను ఎలా అనుమతించారని విదేశాంగ శాఖ మీద ప్రశ్నలు వచ్చాయి. అప్పుడు ఆ శాఖాధికారులు నరేంద్ర మోడీకి కూడ అటువంటి అనుమతే ఇచ్చాము గదా అని ఉదాహరణ చూపారు. ఒకరకంగా చెప్పాలంటే అమెరికా విదేశాంగ శాఖ నా పనిని సులభం చేసింది. వాళ్లు మహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్ నూ నరేంద్ర మోడీనీ పోల్చి చూపెట్టారన్నమాట.

సరిగ్గా నేను చేస్తున్న పని అదే. ది ఎకానమిస్ట్, టైమ్ పత్రికల ముఖచిత్రంగా ప్రచురిస్తున్న వ్యక్తి చేతులకు నెత్తురు అంటి ఉన్నదని నేను ప్రపంచానికి చెప్పడానికి

ప్రయత్నిస్తున్నాను. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2002లో రెండు రోజుల్లో వెయ్యి మంది ముస్లింల ఊచకోత జరిగింది. ఆ వ్యక్తి దేశ ప్రధాని కాగలడని అప్పుడు వేం పరిహాసంగా కూడ ఊహించలేదు. అప్పుడు స్వయంగా అమెరికా ప్రభుత్వం ఆయన అమెరికాలో ప్రవేశించడానికి అనుమతించలేదు. మరి ఇప్పుడు చూడండి, ఆ వ్యక్తి జి20 దేశాల కూటమి అధ్యక్ష స్థానం చేపట్టాడు.

నేనిక్కడ ఈ ఉపన్యాసం ఇస్తున్నందుకు నా దేశం నాకు దేశభక్తి లేదని చెప్పవచ్చు. కాని నేను భారతదేశాన్ని ప్రేమిస్తాను. నేను నా దేశాన్ని మరే దేశం కన్న ఎక్కువ ప్రేమిస్తాను. అందువల్లనే నేను నా దేశం గురించి మాట్లాడడానికి అన్ని విషయాలూ పణంగా పెడుతున్నాను.

ఎందుకంటే, భారతదేశం దాటి బైటికి ప్రయాణించడం నాకిదే చివరిసారి కావచ్చు. ఇంకొక వారంలో, పదమూడో తేదీన, నా మీద బెయిల్ ఇవ్వడానికి వీలులేని వారంట్ జారీ చేస్తారా, నేను దేశంలో దిగగానే అరెస్టు చేస్తారా నాకు తెలియదు. నేను దేశం వదిలి అమెరికా చేరగానే నా మీద చార్జిషీట్ దాఖలు చేశారు. అంటే తిరిగి వెళ్లాక, ఇక నేను దేశం వదిలి వెళ్లడానికి వీలు లేదు. అందువల్ల భారత కథ చెప్పడానికి నేను ఈ అవకాశాన్ని వాడుకోదలచాను. క్లుప్తంగానే చెపుతాను. నిజానికి అది చాల పెద్ద కథ.

కాని స్వల్పంగా చెపుతాను. నేను వెళ్లిపోయాక ఆ కథ గురించి మీలో కొందరైనా మాట్లాడాలనుకుంటాను. ప్రపంచం అత్యవసరంగా వినవలసిన ముఖ్యమైన కథ అది. అది కేవలం ముస్లిం మైనారిటీల మీద సాగుతున్న వేధింపుల కథ మాత్రమే కాదు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశం ఫాసిజం లోకి దిగజారుతున్న కథ.

భారతదేశపు హోమ్ మంత్రి అమిత్ షా 2010లో జైలుకు వెళ్లవలసి వచ్చినది, అదృష్టమో, దురదృష్టమో గాని నా పరిశోధనా కథనం వల్లనే. నేనా కథనం ప్రచురించినప్పుడు నా వయసు 25. ఒక అమెరికన్ చిత్ర నిర్మాణ సంస్థ ప్రతినిధిగా, హిందూ జాతీయవాదిగా నా వేషం మార్చుకుని రహస్య పరిశోధన చేశాను. ఒంటి మీద ఎనిమిది రహస్య కెమెరాలు తగిలించుకుని మోడీతో సహా, ఆయన ప్రభుత్వంలో అత్యున్నతాధికారులుగా ఉండినవారందరినీ కలిశాను. అయితే ఆ పరిశోధనా కథనం చంపెయ్యబడింది. ఆ కథనాన్ని ప్రచురించమని దేశంలోని ఎన్నో పత్రికల, ప్రచురణ సంస్థల చుట్టూ తిరిగాను. 'రానా, ఇది అత్యద్భుతమైన పరిశోధనా కథనం. ఇది వాటర్ గేట్ కుంభకోణం లాంటి కథనం' అని ప్రతి ఒక్కరూ అన్నారు. 'అయితే మీరిది ప్రచురిస్తారా' అని అడిగేదాన్ని. 'ప్రచురించొచ్చు. కాని తెలుసుగదా, ఇప్పుడు పరిస్థితులు ఘోరంగా మారుతున్నాయి' అని తప్పించుకునేవారు. అంటే భారతదేశంలో ఇంకెంతమాత్రమూ స్వతంత్ర ప్రచార సాధనాలు లేవు అని నాకు అర్థమైంది. ప్రపంచంలోకెల్లా పెద్ద ప్రజాస్వామ్యమని చెప్పుకునే దేశంలో ప్రధాన మంత్రి గత ఎనిమిది సంవత్సరాల్లో ఒక్కటంటే ఒక్క పత్రికా సమావేశం నిర్వహించలేదు. 2002 జనహననం ద్వారా మోడీ దేశద్రోహులకు గుణపాఠం నేర్పాడని దేశంలోకెల్లా శక్తిమంతుడైన హోమ్ మంత్రి ఇటీవలనే అన్నాడు.

ఆ మాట విని అమెరికాకు కోపం వస్తుందా? ప్రపంచానికి కోపం వస్తుందా? ప్రపంచానికి అర్థం కావడానికి ఇంకా ఏమి జరగవలసి ఉంది అని నేను అమెరికాకు వచ్చినప్పుడల్లా అనుకుంటుంటాను. ప్రపంచంలోకెల్లా పెద్ద ప్రజాస్వామ్య దేశం గాంధీ పుట్టిన నేల అని అంటుంటాం. కాని సరిగ్గా ఈ క్షణాన గాంధీ హంతకుడి పూజలు జరుగుతున్నాయి. ఆ హంతకుడి విగ్రహం నెలకొల్పాలనుకుంటున్నారు. ఎప్పటికప్పుడు ముస్లింల మీద అక్కసు వెళ్లగక్కే ప్రధానమంత్రి ఉన్నాడు. మీరందరూ ఇక్కడ గోమాంసం తింటారు గదా. కాని ఆ పనే భారతదేశంలో చేస్తే, ప్రత్యేకించి మీరు ముస్లిం అయితే మీరు చంపెయ్యబడవచ్చు. మోడీ ప్రభుత్వంలో గత ఎనిమిది సంవత్సరాల్లో ఎందరో ముస్లింలు గోమాంసం తిన్నారనే ఆరోపణతో హత్యకూ చిత్రవధకూ గురయ్యారు. భారత ముస్లిం మైనారిటీ ప్రజానీకం మీద విసరబడుతున్న నిందల్లో అది ఒకానొకటి మాత్రమే.

నా మీద అంత పెద్ద ఎత్తున దాడి ఎందుకు జరుగుతున్నదంటే, దురదృష్టవశాత్తూ నేను ముస్లింను గనుక. ముస్లింవు, అందునా స్త్రీవి మాట్లాడతావా అని వాళ్ల కోపం. ముస్లింలనూ స్త్రీలనూ సమానంగా చూడని దేశం అది. ఆ దేశంలో నేను రెండో తరగతి పౌరురాలిని. అలా ఎంతో ఒంటరితనం అనుభవిస్తున్న నేను ఇక్కడ ఈ పురస్కారం అందుకుంటూ ఆ ఒంటరితనాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాను. ఈ సంవత్సరం ప్రభుత్వం నా మీద అక్రమ డబ్బు లావాదేవీల కేసు పెట్టినప్పుడు, మొత్తం భారత ప్రచార సాధనాలన్నీ నా మొత్తం జీవితాన్నీ, నా కుటుంబాన్నీ తమ ఇష్టారాజ్యపు కథనంగా భావించినప్పుడు నేను చాల ఒంటరితనం అనుభవించాను.

మా ఇంటి ఎదురుగా టివి కెమెరాలు పెట్టారు. రానా అయ్యూబ్ ఇంటి దృశ్యాలు అంటూ వాళ్లు చూపుతున్నప్పుడు నాకంటూ ఒక వ్యక్తిగత జీవితపు గోప్యత లేకుండా

పోయింది. నేను వీధిలో నడుస్తుంటే ఇరుగూ పొరుగూ నావైపు నేరస్తురాలిలా చూస్తున్నారని అనిపించేది. నేను జర్నలిస్టుగా ఉండాలని అనుకున్నందువల్ల నా సోదరులిద్దరూ ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. ప్రచురణ సంస్థల్లో పనిచేసే వాళ్లిద్దరూ నా తోబుట్టువులని తెలియగానే వాళ్లను తొలగించారు.

భారతదేశంలో ప్రస్తుతం నా పట్ల ఏమి జరుగుతున్నదో ఇది సారాంశం మాత్రమే. ఒక అశ్లీల వీడియో మీద నా ఫొటోలు మార్ఫ్ చేసి మోడీ ప్రభుత్వంలోని మంత్రులు దేశమంతా ప్రచారం చేశారు. నా ఫోన్ నంబర్, నా ఇంటి చిరునామా సోషల్ మీడియాలో పెట్టారు. ఆ అశ్లీల చిత్రాలు నాకు పంపారు. మోడీ పార్టీ అధికార ప్రతినిధి 'జర్మనీలో విటులను ఏర్పాటు చేస్తున్న రానా తండ్రి' అని ట్వీట్ చేశాడు. డిమెన్షియా వ్యాధిపీడితుడైన మా నాన్న ఎన్నడూ దేశం వదిలిపోలేదు. నేను ప్రతి రోజూ చవిచూస్తున్న వాటికి రేఖామాత్రపు వివరణ ఇది.

నా రహస్య పరిశోధనను వివరంగా రాసి 'గుజరాత్ ఫైల్స్' పుస్తకం ప్రచురించాక, నా స్నేహితురాలు, సహ జర్నలిస్టు గౌరి లంకేశ్ దాన్ని తన భాషలోకి అనువాదం చేయాలనుకుంది. 'రానా, ఈ పుస్తకాన్ని అనువదించి అన్ని భాషల్లో తీసుకురావాలి' అంది. ఫర్వాలేదా అంటే ఫర్వాలేదంది. భారత ప్రభుత్వం నన్ను వెంటాడుతున్నప్పుడు ఎప్పటికప్పుడు బాగున్నానా అని ఫోన్ చేసి కనుక్కునేది. 'పాపా, వాళ్లు పిరికిపందలు, కాగితపు పులులు, భయపడకు' అని నాకు ధైర్యం చెప్పింది. మర్నాడు ఆమెను ఆమె ఇంటి ముందే కాల్చి చంపేశారు. ఈ కథలన్నీ మీకు తెలియవు. ఆమె హంతకులు ఇప్పటికీ స్వేచ్ఛగా తిరుగుతున్నారు.

ఇదంతా క్లుప్తంగా చెప్పినదే. ఇలా ఎంతైనా చెపుతూ పోగలను. సంపాదకులతో నిండిన గదిలో కూచున్నానని నాకు తెలుసు. మీరు ఈ వార్తల నిజానిజాలు తేల్చుకుంటారు, నాకు తెలుసు. మీ మీద నాకా విశ్వాసం ఉంది.

గత రెండు నెలలుగా నేను నిజంగా సుడిబడి ఉన్నాను. అలసిపోయాను. భారతదేశం గురించి ప్రపంచం ఏమైనా చేయగలదా అని విశ్వాసం కోల్పోయే అంచుల్లో ఉన్నాను. కాని జర్నలిస్టులుగా చికాకు పెట్టడమే మన పని. చాల మందికి నేనంటే చికాకు. 'నోటికి ఏది వస్తే అది మాట్లాడకు, ఒక జల్లెడ పెట్టుకో' అని మా అమ్మ హెచ్చరించింది. కాని దురదృష్టవశాత్తూ నేనటువంటి మనిషిని. అధికారపూర్వక, మర్యాదపూర్వక సభల్లో మాట్లాడేదాన్ని కాదు. నన్నిక్కడికి పిలిచినందుకు, నా హృదయం మీ ముందర విప్పి పోసే వీలు కల్పించినందుకు కృతజ్ఞతలు. నా ఒంటరితనాన్ని తగ్గించినందుకు, నేను ఏకాకిని కానని చెప్పినందుకు కృతజ్ఞతలు. నా దేశంలో నాతో బహిరంగంగా కనబడడానికి మిత్రులు భయపడుతున్నారు, సందేహిస్తున్నారు. ఇదివరకు బహిరంగ స్థలాల్లో కలిసినవారు, ఇప్పుడు ఇంటికి రమ్మని పిలుస్తున్నారు. నా సొంత దేశంలో అలా ఒంటరిగా, నేరం చేసినదానిలా జీవించడం ఎంత కష్టమో చెప్పలేను. నా దేశభక్తిని ప్రతిరోజూ నిరూపించుకోవలసిన దేశం అది. నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు.

తెలుగు అనువాదం : **ఎన్ వేణుగోపాల్**




**కాకినాడ కృషి భవన్‌లో కాకినాడ జిల్లా ఫెడరేషన్ ప్రచార కార్యదర్శి, కాకినాడ రూరల్ నియోజకవర్గ కార్యదర్శి రెడ్డి నాయుడు బాబు సంతాప సభలో మాట్లాడుతున్న కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్.**

# 94 మంది జర్నలిస్టుల హత్య



### గాజాలోనే 68 మంది మృతి జైళ్ళ పాలైన మరో 400 మంది
### ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్ వార్షిక నివేదికల వెల్లడి

ప్రపంచవ్యాప్తంగా మీడియా సిబ్బందిపై దాడులు హత్యలు జరుగుతున్న క్రమంలో వారి ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ జర్నలిస్ట్స్ ప్రపంచంలోని దేశాల అధినేతలను కోరింది. ఈ ఏడాది ఇప్పటివరకు 94 మంది జర్నలిస్టులు మీడియా వర్కర్లు ప్రాణాలు కోల్పోయినట్లు వార్షిక నివేదికలో తెలిపింది. వీరిలో అత్యధికంగా 48 మంది గాజాలో చనిపోయారు. గత 30 ఏళ్లలో జరిగిన ఘర్షణల్లో సంభవించిన జర్నలిస్టుల మరణాలు అక్టోబర్ 7 నుంచి హమాస్ ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న పోరులో నమోదైనట్లు వెల్లడించింది. గాజాలో సంభవించిన జర్నలిస్టుల మరణాలు ప్రపంచవ్యాప్తంగా నమోదైన మీడియా సిబ్బంది మరణాల్లో 72 శాతం అని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా మరో 400 మంది నిర్బంధానికి గురైనట్లు నివేదిక పేర్కొంది. మీడియా సిబ్బందికి మెరుగైన రక్షణ జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారి మీద తగు చర్యలకు ఐఎఫ్‌జె డిమాండ్ చేసింది రెండేళ్లుగా ఉక్రెయిన్ కూడా జర్నలిస్టులకు ప్రమాదకరమైన దేశంగా మారిందని తెలిపింది. అక్కడ యుద్ధంలో ఈ ఏడాది ముగ్గురు రిపోర్టర్లు చనిపోయినట్లు పేర్కొంది. ఆఫ్ఘనిస్తాన్, ఫిలిప్పీన్స్, భారత్, చైనా, బంగ్లాదేశ్ లోను జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. గతంతో పోలిస్తే ఉత్తర దక్షిణ అమెరికాలో జర్నలిస్టుల హత్యలు తగ్గాయని, ఈ ఏడాది ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపింది. పరాగావా, గ్వాటమాల, కొలంబియాలోనూ ఒక్కొక్కరు హత్యకు గురైనట్లు పేర్కొంది. ఈ ఏడాది జైలు పాలైన జర్నలిస్టుల సంఖ్య 393 కాగా అత్యధికంగా 80 మంది చైనా హాంకాంగ్ కాలగారాల్లో ఉన్నట్లు వెల్లడించింది. మయన్మార్‌లో 54 టర్కీలో 40 రష్యా అక్రమిత క్రిమియా (ఉక్రేయిన్ భూభాగంలో) 40 బైలారస్లో 35 ఈజిప్ట్‌లో 23 మంది చొప్పున జర్నలిస్టులు ఖైదులో ఉన్నారని ఐఎంకె తెలియజేసింది.

# సమాచార శాఖపై మంత్రి పొంగులేటి సమీక్ష

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో సమాచార శాఖ కీలక పాత్ర వహించాలని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమాచార శాఖ పనితీరును సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్య వంతులను చేయడంలో సాంప్రదాయ ప్రచార మాధ్యమాలతోపాటు సోషల్ మీడియా వింగ్ ను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ మాస పత్రికను మరింత ప్రామాణికమైన పత్రికగా తీర్చి దిద్దడంతోపాటు ఈ పత్రికను రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, ప్రజా ప్రతినిధులకు, సామాన్య ప్రజానీకానికి అందుబాటులో తేవాలన్నారు. ఈ సందర్భంగా సమాచార శాఖలో వివిధ విభాగాల పనితీరును మంత్రి సమీక్షించారు. ప్రింట్ మీడియా , అవుట్ డోర్ విభాగం చేపట్టిన కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. జర్నలిస్టుల సంక్షేమం, క్షేత్ర స్థాయిలో ప్రచార నిర్వహణపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. సమాచార శాఖ పనితీరును మెరుగు పర్చాలని అధికారులను ఆదేశించారు. సమాచార శాఖ తోపాటు మీడియా అకాడమీ చేపట్టిన కార్యక్రమాలపై సమాచార కమీషనర్ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ రాజమౌళి, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, జాయింట్ డైరెక్టర్లు జగన్, శ్రీనివాస్, వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్లు మధు సూధన్, హాష్మి, రాజా రెడ్డి, సురేష్ , చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ రాధా కిషన్, ప్రాంతీయ సమాచార ఇంజనీర్ జయరామ్ మూర్తి, రాములు, అకౌంట్స్ ఆఫీసర్ పద్మ కుమారి, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ సచివాలయంలోకి జర్నలిస్టులు

కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకున్నది. జర్నలిస్టులను సెక్రటేరియట్‌లోకి అనుమతించాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. ప్రభుత్వం ఏర్పడగానే అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నాయి. కొత్త సచివాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో మీడియా పాయింట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాయంలో జర్నలిస్టులకు ప్రవేశం లేకుండా ఆంక్షలు విధించారు. బూర్గుల రామకృష్ణారావు భవనంలో తాత్కాలిక సచివాలయం కొనసాగినప్పుడు, ఆ తర్వాత కొత్త సచివాలయం ప్రారంభమైన తరువాత కూడా ప్రవేశం లేదు. సచివాలయం బయటే ఒక హాల్‌లో మీడియా పాయింట్ ఏర్పాటు చేశారు. సమాచార సేకరణకు అనువుగా ఉండేందుకు వీలుగా మీడియాను సచివాలయంలో అనుమతించాలని కోరినప్పటికీ గత ప్రభుత్వం ఎంతమాత్రం పట్టించుకోలేదు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీడియాను అనుమతించి సచివాలయంలోకి అనుమతించడం పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ కన్వీనర్ ఎంఎ రవూఫ్ హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ సి బెళగల్ కమిటీ ఎన్నిక

సి బెళగల్ మండలంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఇందుకు ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కే నాగేంద్ర, శివకుమార్ , రమేష్ లు బెళగల్‌కు విచ్చేసి నూతన కమిటీకి స్వాగతం పలికారు. ఇక్కడే విలేకరులు ఐక్యంగా మెలగాలని, హక్కుల సాధనకు కృషి చేయాలనీ జిల్లా కమిటీ నాయకులు పేర్కొన్నారు. అనంతరం మండల గౌరవ సలహా దారు గా పి వెంకట్ ( ప్రజాశక్తి) గౌరవ అధ్యక్షులుగా ఎం యోహాను (ఈనాడు ),అధ్యక్షులుగా బండారు బడేశావు (వార్త బలం ) ఉపాధ్యక్షులుగా జి చంద్రశేఖర్ (ఏపీ నౌ),గాడమూరి మాణిక్యం(టీవీ 7),ప్రధాన కార్యదర్శిగా ఎం గిడ్డయ్య (విజయ నేత్ర ), సహాయ కార్యదర్శిగా ఏ అశోక్ (ఆంధ్రుడు), కోశాధికారిగా యూసి నరసింహులు (యువతరం), సభ్యులుగా యూ మద్దిలేటి ఆర్ కే న్యూస్, స్వామి,జీ రాజశేఖర్ ప్రజాసేవకి బీ గోకారి లను జిల్లా కమిటీ నాయకులు పూలమాలలతో సన్మానించడమైనది.







# జర్నలిస్టు నర్సింగరావు అందరివాడు

హైదరాబాదు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ అడ్డాగా ముషీరాబాద్ ప్రాంతంలో మూడు దశాబ్దాలకు పైగా ఈనాడులో జర్నలిస్టుగా పనిచేసిన ఎర్రం నర్సింగరావు మరణం తీరని విషాదమని పలురు వక్తలు అన్నారు. అందరివాడిగా ముద్రపడి జర్నలిస్ట్ సంఘం నాయకునిగా హక్కుల కోసం పోరాడిన నర్సింగ్ రావు మరణం ఎందరికో తీరని లోటన్నారు. నర్సింగ్ రావు లేని ధర్నా చౌక్ బోసిపోయిందన్నారు. హైదరాబాదులో డిసెంబర్ ఒకటవ తేదీ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టి డబ్ల్యు జె ఎఫ్, హెచ్ యు జెల సంయుక్త ఆధ్వర్యంలో నర్సింగ్‌రావు సంతాప సభ జరిగింది. హెచ్‌యుజె, టిడబ్ల్యుజెఎఫ్‌ల ఏర్పాటులో కీలక పాత్ర పోషించి తెలంగాణ ఆవిర్భావానికి ముందే సంఘం ఏర్పాటుచేసిన నర్సింగ్ సంతాప సభకు ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్టు తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ పల్లె రవికుమార్, ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు, ఎన్ఏజె కోశాధికారి ఆకుల అమరయ్య, ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, ఐఎఫ్‌టియు నాయకురాలు ఎస్ఎల్ పద్మ ఎన్.ఎ.జె. తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ తదితరులు పాల్గొని నర్సింగరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీతి నిజాయితి నిబద్ధతతో సమాజ శ్రేయస్సు కోసం కలం గళం అంటూ కడదాకా పోరాడిన నర్సింగ్ రావు ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. నర్సింగరావు జర్నలిస్టుగా వార్తలు అందించడమే కాకుండా సామాజిక సేవకుడిగా అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వేదికగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్గాల సమస్యలపై పూర్తి అవగాహన కలిగి వాటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. హైదరాబాద్ జర్నలిస్టు యూనియన్ (హెచ్.యు.జె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) సంఘాల రిజిస్ట్రేషన్ కార్మిక శాఖ వద్ద త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన తోడ్పాటు అందించారని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావంలో వ్యవస్థాపక ప్రధానకార్యదర్శిగా కీలక పాత్ర వహించారు. హైదరాబాద్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శిగా, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శిగా పనిచేశారు. చనిపోయేనాటికి టిడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శిగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈనాడు యాజమాన్యం నర్సింగ్ రావు కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నర్సింగరావు పేరిట అవార్డు నెలకొల్పి ప్రతి ఏటా ఉత్తమ జర్నలిస్టుకు ఇచ్చేందుకు ఫెడరేషన్ ప్రయత్నించాలన్నారు. ఇటీవల కాలంలో సంభవిస్తున్న జర్నలిస్టుల బలవన్మరణాలను దృష్టిలో పెట్టుకుని మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని, ఆ కుటుంబం ఇబ్బందుల పాలు కాకుండా పెన్షన్ అందజేయాలని కోరారు. ఫెడరేషన్ తరఫున వసూలు చేసిన 60 వేల రూపాయల మొత్తాన్ని నర్సింగరావు కుమార్తె డాక్టర్ రూపకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఏజే సెక్రటరీ జనరల్ ఎన్ కొండయ్య, ఎన్ఏజె తెలంగాణ కన్వీనర్ ఎంఎ రవూఫ్, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు పిల్లి రామచందర్, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్‌యుజె అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్ ఉపాధ్యక్షులు, మాజీ కార్యదర్శి పద్మరాజు, నాగవాణి, యాదయ్య, ఎర్రమిల్లి రామారావు తదితరులు పాల్గొని నర్సింగ్ రావుకు నివాళులర్పించారు.

# రెడ్డి నాయుడు బాబు మృతి



ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లాలో ఫెడరేషన్ కార్యకర్తగా, నాయకునిగా పనిచేసిన జర్నలిస్టు రెడ్డి నాయుడు బాబు హఠాత్తుగా మరణించారు. జిల్లాలోని ఫెడరేషన్ సభ్యులందరితో కలసిమెలసి ఉంటూ స్నేహపూర్వకంగా వ్యవహరించే నాయుడు బాబు మరణం అందరినీ కలచివేసింది. ఇటీవల జరిగిన కాకినాడ ఫెడరేషన్ జిల్లా మహాసభ నిర్వహణలో ముఖ్య భూమిక పోషించి మహాసభ విజయవంతం చేయడానికి ఆయన ఎంతగానో కృషి చేశారు. ప్రజాశక్తి దినపత్రికలో వృత్తి జీవితాన్ని ఆరంభించిన నాయుడు బాబు వార్తతో పాటు అనేక దినపత్రికల్లో పనిచేశారు. అనంతర కాలంలో యూట్యూబ్ ఛానళ్ల కోసం పనిచేశారు. ఫెడరేషన్ పురోభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ఆయన మరణం తూర్పుగోదావరి జిల్లా జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కాకినాడ జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వి.నవీన్‌రాజ్, ఎం.లక్ష్మణ్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతికి వ్యక్తం చేశారు.

# సోమేపల్లి వెంకట సుబ్బయ్యకు నివాళి



ప్రముఖ కవి, జర్నలిస్టు, విశ్రాంత రెవెన్యూ అధికారి సోమేపల్లి వెంకట సుబ్బయ్య డిసెంబర్ 14 వ తేదీ సాయంత్రం కన్నుమూశారు. ఆయన స్వగ్రామం ప్రకాశం జిల్లా యద్దనపూడి మండలం గన్నవరం. సోమేపల్లి వెంకట సుబ్బయ్య తొలుత ఆంధ్రజ్యోతి దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రూప్ 2 పరీక్షల్లో ఉత్తీర్ణులై మండల రెవెన్యూ అధికారిగా నియమితులయ్యారు. రెవిన్యూ అధికారిగా పదవీ విరమణ చేశారు. నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు వద్ద రిటైరైన పిదవ ఒఎస్‌డిగా పనిచేశారు. ఆయన కవి. రచయిత. జర్నలిస్టుగా వృత్తి జీవితాన్ని ఆరంభించి అనంతర కాలంలో ప్రభుత్వ ఉద్యోగిగా మారినా రచనా వ్యాసంగానికి దూరం కాలేదు. కవులు, రచయితలతో నిత్య సంబంధాలు కొనసాగించారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నో సాహితీ సమావేశాలను నిర్వహించారు. ఆయన మృతి జర్నలిస్టులకు, సాహితీలోకానికి తీరని లోటు.

# జనజ్వాల ఎడిటర్ భాను ఆకస్మిక మృతి



విజయవాడ :జనజ్వాల వీక్లీ న్యూస్ పేపర్ ఎడిటర్, సామ్నా విజయవాడ నగర ఉపాధ్యక్షుడు డి. భాను ప్రసాద్ కార్డియాక్ అరెస్ట్‌తో మరణించారు. విజయవాడలోని రమేష్ హాస్పటల్లో అత్యవసర చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాసరావు కుమారుడైన భాను ప్రసాద్ వయసు 39 సంవత్సరాలు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విశాలాంధ్ర దినపత్రికలో ఏడేళ్లకు పైగా పనిచేసి కమ్యూనిజం పత్రిక నిర్వహణతో పాటు అకౌంటెంట్ బాధ్యతలు నిర్వహించారు. తదనంతరం 2012వ సంవత్సరం నుంచి జనజ్వాల న్యూస్ వీక్లీని దాదాపు పదేళ్లపాటు నడిపారు. వినయ, విధేయతలకు పెట్టింది పేరుగా, వివాదాలకు తావు లేని మంచి వ్యక్తిగా గుర్తింపు పొందారు. చిన్న పత్రికల సంఘం సామ్నా నగర ఉపాధ్యక్షుడిగా కూడా బాధ్యతలను చురుకుగా నిర్వహించేవారు. ఆయన మృతి పట్ల ఎన్‌టిఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) అధ్యక్ష, కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.




ఏలూరు జిల్లా జీలుగుమిల్లి ఎంపిపి మీటింగ్ హాల్లో జరుగుతున్న మండల మహాసభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు వేదికపై ప్రముఖులు



ఏలూరు జిల్లా
ఎపిడబ్ల్యుజెఎఫ్ కమిటీ
ఏధ్యక్ష కార్యదర్శులు
జబీర్, హరీష్





అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన తెలుగు గళ పురస్కార విజేతలకు సత్కారం

రాష్ట్రవ్యాప్తంగా 20,24,709 మంది పేదలకు
లబ్ధి చేకూరుస్తూ.. 35,44,866 ఎకరాల్లో

# పేదలకు భూ పంపిణీ..
# భూములపై సర్వ హక్కుల కల్పన..



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

కొత్తగా భూముల అసైన్‌మెంట్, ఇప్పటికే
అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్
(LPS) భూములు పొందిన వారికి వాటిపై
సర్వ హక్కులు కల్పించే భూ యాజమాన్య
హక్కు పత్రాలు గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
చేతుల మీదుగా
17 నవంబర్, 2023న
ఏలూరు జిల్లా నూజివీడులో
అందజేత..

20 ఏళ్ళ క్రితం (2003 కంటే ముందు)
అసైన్డ్ (DKT) భూములకు, గ్రామ సర్వీసు ఇనామ్ భూములకు,
LPS క్రింద ఎస్సీ కార్పొరేషన్ పంపిణీ చేసిన భూములకు ఇప్పటికి
సెక్షన్ 22-A నుండి తొలగించి ఈ భూములకు సర్వ హక్కులతో క్రయ విక్రయాలకు,
రుణాలు పొందడానికి, తనఖా పెట్టుకోవడానికి, బహుమతిగా ఇవ్వడానికి,
వారసత్వంగా అందించడానికి, వాటిని
పూర్తిగా అన్ని వెసులుబాటులు కల్పించిన
జగనన్న ప్రభుత్వం..

**జగనన్న ప్రభుత్వ విప్లవాత్మక చర్యలతో**
**దశాబ్దాల భూ సమస్యలకు చరమగీతం - నూతన శకం ఆరంభం**

శ్రీ ధర్మాన ప్రసాద రావు, రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం